


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 13 సెప్టెంబర్ 2025 పేజీలు 11


## క్రైస్తవ మైనార్టీల అభివృద్ధి,
# సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : క్రైస్తవ మైనార్టీల అభివృద్ధి, వారి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు స్పష్టం చేశారు. శుక్రవారం సికింద్రాబాద్ వైఎంసీఏలో వైఎంసీఏ ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ మల్టీపర్పస్ ప్రోగ్రామ్ సెంటర్, కొత్త ఆడిటోరియం శంఖుస్థాపన కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్‌తో కలిసి పాల్గొని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ, క్రైస్తవ మైనార్టీలకు రావలసిన నిధులు, సంక్షేమ పథకాలు, పదవుల విషయంలో మిగతా 2లో






## జిహెచ్ఎంసి అధికారుల
# మొద్దు నిద్ర



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మ్యాన్ హోల్ మూతకు బదులుగా చెట్టు మొద్దును రక్షణగా పెట్టిన దృశ్యం అవంతి నగర్ లో 20 రోజులుగా కనిపిస్తుంది. జిహెచ్ఎంసి అధికారులు తమ మొద్దు నిద్రను వీడి మ్యాన్ హోల్ పై మొద్దుకు బదులుగా మూతను ఏర్పాటు చేయాలని స్థానికులు వేడుకుంటున్నారు. వివరాల్లోకెళ్తే.. హైదర్గూడా లోని కేఫ్ బాహర్ ఎదురుగా ఉన్న మిగతా 2లో




# ఆర్టీసీ కాలనీలో కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పర్యటన

● 600 డయా ఆర్ సీసీ పైపులైన్ వేయాలి ● సాధుల్లానగర్ లో రోడ్డు పనులు ● మొదలు పెట్టాలి: కార్పొరేటర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ లోని ఆర్టీసీ కాలనీలో కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పర్యటించి, స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కాలనీలో ప్రతి చిన్న వర్షానికి రోడ్లపైన వర్షపు నీరు, మురుగు నీరు రోజుల తరబడి ఉంటుందన్నారు. గత నెల లో కురిసిన వర్షానికి కాలనీ వాసులు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారని తెలిపారు. హైడ్రా సిబ్బంది వచ్చి దీని పైన ఎంతో కష్ట పడితే కానీ క్లియర్ కాలేదన్నారు. రెండు కార ణాల వల్ల ఇక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. పురాతన కాలంలో 450 డయా పైపులు వేశారని, దీంతో ఇది ఉండా ల్సిన దానికంటే చిన్న సైజు పైపు అని, ఆ పైపులలో సిల్ట్ విపరీతంగా పేర్కొని అది గట్టి పడిపోయిందన్నారు. అందువల్ల 105 మీటర్లు (600 డయా)ఆర్ సీసీ కొత్త పైపులైన్ వేయాలని కార్పొరేటర్, ఏఈ మధురిమకు సూచించారు. అదే విధంగా సాధుల్లానగర్ రోడ్డు శాంక్షన్ అయ్యిందని, త్వరగా ఈ పనులు మొదలు పెట్టాలని ఏఇకు, కార్పొరేటర్ సూచించారు

## ఎన్జీఓస్‌కాలనీ గణేష్ దేవాలయం వేదికపై ఆకట్టుకున్న శ్రీ హనుమాన్ భక్తి విజయం నాటక ప్రదర్శన

### కళాకారులను సత్కరించిన దేవాలయ కమిటి





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయం వేదికపై వినాయక చవితి వరవడిని పురస్కరించుకొని శ్రీ వడ్డీ వరలక్ష్మి శివ శంకర్‌రావు స్మారక (కళా) సేవా సంస్థ వారిచే తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సహకారంతో శ్రీ హనుమాన్ భక్తి విజయం పౌరాణిక పద్య నాటక ప్రదర్శన జరిగింది. శ్రీ రాముడుగా వడ్ల వీరాచారి, శివుడుగా సిహెచ్‌విఆర్‌కె మూర్తి, ఆంజనేయుడుగా వడ్ల రమేష్, యయాతిగా వి. సూర్యప్రకాష్, వశిష్టుడుగా వి.పి.కె బసవయ్య, శాంతిమతిగా శ్రీమతి హరిత, విశ్వామిత్రుడుగా బాల నాగేశ్వర్‌రావులు నటించి ప్రేక్షకులను మెప్పించారు. ప్రదర్శనకు రంగస్థల అనుసరణ, కూర్పు, నిర్వహణ - దర్శకత్వం వి. సూర్యప్రకాష్, నిర్వహణ సహకారం సిహెచ్‌విఆర్‌కె మూర్తి, సిహెఛ్‌బిఎన్ రావు, హార్మోనియం వి. మాధవరాజు, ఉత్తమ అవార్డు గ్ర హీత పి. మంగపతిరావు, డోలక్ మల్లారెడ్డి, మేకప్ బి. పరమేష్ అండ్ పార్టీ, మైక్ - లైటింగ్ బాబు సౌండ్స్ వారు, వీడియో సురేష్, రంగోద్దీపనం నాగరాజు, సహకారం ఎల్. బుగ్గయ్య, యం. రామకృష్ణులు అందించారని నిర్వాహకులు తెలిపారు. ప్రదర్శన ఆసాంతం ప్రేక్షకులను మెప్పించి జన రంజకంగా సాగింది. కార్యక్రమం అనంతరం దేవాలయ కార్యదర్శి పి.వి.కె సోమయాజులు కళాకారులను, సాంకేతిక వర్గాన్ని శాలువాలతో సత్కరించారు. ప్రదర్శన నిర్వాహకులు, ప్రముఖ న్యాయవాది వడ్డీ సూర్యప్రకాష్ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలను, కళాకారులను ఘనంగా సత్కరించారు. ప్రదర్శన అవకావం ఇచ్చిన దేవాలయ కమిటి వారికి కళలను ఆదరిస్తున్న ప్రేక్షకులకు, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారికి ఉదారవదాన్యులు వి. వెంకటశాస్త్రికి ధన్యవాదాలు తెలపగా, కార్యక్రమ సంచాలకులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల నటులు 90 ఏళ్ల యం. (జడ్జి) కృష్ణమూర్తి, 90 ఏళ్ల నాగగోపాల్‌రావు, అబ్బూరి వెంకటస్వామి, కె.వై చారి, ఓంనమఃశివాయ, బి.టి. ప్రసాద్, మల్లాది రమణ తదితరులు ప్రదర్శనను వీక్షించి అభినందించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జలమయమైన కాలనీలలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పి.వి.ఆర్ కాలనీ, పద్మావతి కాలనీ, మైల్‌స్టోన్ కాలనీలలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యటించి కాలనీలలో నిలిచిన వర్షపు నీటిని జిహెచ్ఎంసి సిబ్బందిచే బయటకు పంపే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీలలో వర్షపు నీరు ఉంటే వెంటనే సమాచారం అందజేయాలని, సంబంధిత అధికారులతో వెంటనే సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావద్దని, భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచన ఉందని తెలపడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరివెన్నెల, భవ్యరెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఎఇ కార్తీక్, హైడ్రా మేనేజర్ సతీష్, పద్మావతి కాలనీ అధ్యక్షులు రాజుగౌడ్, పివిఆర్ కాలనీ అధ్యక్షులు నరేష్ యాదవ్, మైల్ స్టోన్ కాలనీ అధ్యక్షులు వెంకటేష్, సుధాకర్, రాము, శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపిస్ట్ సూచనలు పాటించడం ఎంతో అవసరం



ఎర్రగడ్డ.మేజర్న్యూస్.. నేటి బిజీ లైఫ్‌లో ఉరుకులు పరుగులతో జీవనం సాగిస్తున్న ప్రతీ మనిషికి ఫిజియోథెరపిస్ట్ సూచనలు ఎంతో ఉపయోగపడుతాయని ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డా. అయూబ్ అలీ సూచించారు. డివిజన్ పరిధిలోని ఆనంద్‌నగర్ కాలనీలో యువ డాక్టర్ హరున్ ఖాన్ ఏర్పాటు చేసిన ఫిజియోథెరపి క్లీనిక్‌ని శుక్రవారం అయూబ్ అలీ ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు అవలింభిస్తున్న అహార పద్దతులు, వాతావర్ణ మార్పుల కారణంగా ఎక్కువ శాతం ప్రజలు పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అవసరమైన చికిత్స చేయించుకోవడం ఎంత ముఖ్యమో ప్రతీ వక్కరు ఫిజియోథెరపిస్ట్ సూచనలు తీసుకోవడం అంతే ముఖ్యం. సర్జరీలకు వెల్లకుండా ముందుగా ఫిజియోథెరపి సూచనలు పాటించిన వారికి మురుగైన ఫలితాలు వస్తున్నాయని సూచిస్తు కాలేజిలో కలిసి చదువుకున్నాము ఎవ్వరి భవిష్యత్తు వారిది అనుకోకుండా మిత్ర బంధాన్ని కొనసాగిస్తు ఈ ఫిజియోథెరపి క్లీనిక్ ఏర్పాటు చేసుకున్న హరున్ ఖాన్ సహాకారం అందించిన నరేష్ కుమార్ గౌడ్‌ను అయూబ్ అలీ అభినంధించారు. ఈ కార్యక్రమంలో పలు హాసుపత్రుల డాక్టర్లు, మిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### క్రైస్తవ మైనార్టీల అభివృద్ధి,

# సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యం

**మొదటి పేజి తరువాయి :**కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతి వర్గానికి న్యాయం చేస్తూ ముందుకు సాగుతోందని చెప్పారు. గత ప్రభుత్వాలు ఈ వర్గం సమస్యలను విస్మరించాయని, కాని తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత వెంటనే వాటి పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్లు వివరించారు. మైనార్టీ శ్మశాన వాటికలు, వారికి కేటాయించిన భూములపై పెండింగ్‌లో ఉన్న సమస్యలను క్లియర్ చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఈ భూములు ఎటువంటి కబ్జాలకు గురికాకుండా ఫెన్సింగ్‌తో రక్షణ కల్పించి, అవసరమైన సౌకర్యాలను అందించాలని సూచించినట్లు తెలిపారు. బడ్జెట్ కేటాయింపులో క్రైస్తవ మైనార్టీలకు సముచిత స్థానం ఇస్తామని, పాస్టర్లకు, చర్చిలకు, సేవా సంస్థలకు తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం స్కాలర్షిప్ నిధులు పెంచి, ప్రత్యేక వసతులు కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పేద క్రైస్తవ కుటుంబాలకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు, సబ్సిడీలు అందిస్తున్నామని వివరించారు.తన చిన్ననాటి నుంచి వైఎంసీఏతో అనుబంధం ఉందని, నారాయణగూడ మైదానంలో క్రికెట్, టేబుల్ టెన్నిస్ ఆడిన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. విద్యార్థి దశలో సింగపూర్ పర్యటన సమయంలో అక్కడ వైఎంసీఏలో బస చేసిన అనుభవాన్ని పంచుకున్నారు. వైఎంసీఏ ఐకమత్యానికి ప్రతీక అని, దానిని మరింత అభివృద్ధి చేయడం అందరి బాధ్యత అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న అత్యుత్తమ సంస్థల్లో వైఎంసీఏ ఒకటని, దాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న అధ్యక్షులు జయకర్ డేనియల్‌ను అభినందించారు.ఈ సందర్భంగా వైఎంసీఏ చైర్మన్‌గా సేవలందించిన మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, క్రైస్తవ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ దీపక్ జాన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు, మంత్రి అడ్లూరి సతీమణి శాంతికుమారి, కార్పొరేటర్ కొంతం దీపిక, సుప్రీంకోర్టు న్యాయవాది జోయ్స్, బిషప్ సింగం, లెనార్డ్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి అధికారుల మొద్దు నిద్ర

**మొదటి పేజి తరువాయి :**అవంతి నగర్ రోడ్డుపై సీజర్స్ , రేజర్ మెన్స్ సెలూన్ కి ఎదురుగా ఈ దృశ్యం కనిపిస్తుంది. వరుసగా కురుస్తున్న వర్షాలతో రోడ్లన్నీ పొంగిపొర్లుతున్నాయి. అయినా అధికారులు మ్యాన్ హోల్ పై మూతను ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు . రోడ్డు మధ్యలో ఉన్న ఈ మ్యాన్ హోల్ పై వెంటనే మూతను ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక కార్పొరేటర్ ఈ విషయాన్ని గుర్తించి వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి తమను కాపాడాలని వారు వేడుకున్నారు. నూతన రోడ్లు వేయడం పై ఉన్న ఆసక్తి, నాణ్యత కలిగిన మ్యాన్ హోల్ మూతలను ఏర్పాటు చేయడంలో ఆసక్తి ఉండటం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించకుంటే , బస్తీ వాసులు ఏదో ఒక రూపంలో భారీ మూల్యం చెల్లించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు

## నియోజకవర్గంలో నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చుటం నా లక్ష్యం : ఆదం సంతోష్‌కుమార్

### డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గము సీతాఫలమండి డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్‌లోని 28 మంది లబ్దిదారులకు రెండు పడక గదుల ఇళ్ళను బుధవారం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్‌తో కలిసి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌లోని మంత్రుల క్వాటర్స్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పేద వాడి కన్నీరు తుడవడమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆదం సంతోష్ మాట్లాడుతూ 8 ఏళ్ల నుంచి డబుల్ బెడ్ రూమ్‌ల కోసం సుదీర్ఘంగా ఎదురుచూస్తున్న వారి కుటుంబాల్లో సంతోషం నింపడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో ముచ్చటించిన ఆదం సంతోష్ కుమార్ అందరూ సంతోషంగా ఉన్నారా? అని పలకరించారు. సన్నబియ్యం వస్తున్నాయి? అని అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుంటే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. లబ్దిదారుడు ఇసాక్ మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం 8 ఏళ్ళు ఎదురు చూసాం, కొందరు ప్రతి పక్ష లీడర్లు అడ్డుకొనే ప్రయత్నం చేసారు. ఇబ్బందులు లేకుండా కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ చొరవ వల్ల ప్రస్తుత ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చింది, నిజంగా ఇది పండుగ రోజు అని తెలిపాడు.

# బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన కాసాని కబడ్డీ అకాడమీ, బాచుపల్లిలో సబ్ జూనియర్ జిల్లా బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, సెక్రటరీ చంద్రహాస్ లు తెలియజేశారు. ఎంపిక అయిన జట్లు ఈ నెల (సెప్టెంబర్) 25వ తేదీ నుంచి 28వ తేదీ 2025 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కల్ గ్రామం/మండల ంలో జరగబోవు 35వ అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. మరిన్ని వివరాలకు సెక్రటరీ చంద్రహాస్ 9908205333, అకాడమీ మేనేజర్ సయ్యద్ షకీల్ 7396749998, అకాడమీ కోచ్ అంజి 9912543283 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# బోర్ వెల్ తవ్వకం పనులు ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ కాస్మోపాలిటన్ కాలనీలో ఓపెన్ స్పేస్ బేస్మెంట్ గ్రౌండ్ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి ఈ ప్రాజెక్టులో భాగంగా బోర్వెల్ త్రవ్వకం పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీనరసింహ, గంజి సత్తయ్య, జ్ఞానేశ్వర్, మల్లారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన హయత్ నగర్ ప్రభుత్వ కాలేజ్ స్టూడెంట్స్







హయత్ నగర్, మేజర్ న్యూస్: సయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు కామన్ పీజీ పరీక్షలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని ప్రిన్సిపల్ సురేష్ బాబు తెలిపారు. ఇటీవల నిర్వహించిన పీజీ ఎంట్రన్స్ పరీక్షలో పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో కళాశాల కెరీర్ గైడ్ అండ్ సెల్ ఇంచార్జ్ ఆనంద్ దుర్గాప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ నరసింహ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్ వన్ పరీక్షలను మళ్లీ నిర్వహించాలి

- పరీక్షల నిర్వహణలో ముఖ్యమంత్రి విఫలం
- అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలి
- 90 శాతం జనాభా నోట్లో మట్టి కొట్టారు
- రూల్స్‌కు విరుద్ధంగా అనర్హులతో పేపర్లు దిద్దించారు
- తెలుగు మీడియం వారికి భారీగా అన్యాయం
- ఈ తప్పు విదేశాల్లో జరిగితే బహిరంగంగా ఉరితీస్తారు
- దోషులను కఠినంగా శిక్షించాలి
- హైకోర్టు తీర్పు చారిత్రాత్మకం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్ వన్ పరీక్షలను మళ్లీ నిర్వహించాలని, రూల్స్ కు విరుద్ధంగా అనర్హులతో పేపర్లు దిద్దించి 90 శాతం జనాభా కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నోట్లో మట్టి కొట్టారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య ప్రభుత్వంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని, టీజీపీఎస్సీ నిర్వాహకం వల్లే గ్రూప్ వన్ అబాసపాలైందని ఆయన అన్నారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ దేశోద్ధారక భవనంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, డోర్నాల కొండల్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఇతర బీసీ ముఖ్య నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. పరీక్షకు 12,381 మంది ఇంగ్లీషులో హాజరైతే 506 మంది, తెలుగులో 8694 మంది హాజరైతే 56 మందే ఎంపిక అవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఎంపికైన వారి శాతాన్ని పరిశీలిస్తే తెలుగు మీడియం వారికి అన్యాయం జరిగినట్లు స్పష్టమవుతుందని ఆవేదన చెందారు. మహిళా అభ్యర్థులను 28 కేంద్రాల్లో కేటాయించగా కోటి ఉమెన్స్ కాలేజీలోని రెండు సెంటర్లలో 71 మంది ఎంపికవ్వడం, మిగిలిన 26 సెంటర్లలో 139 ఎంపిక అవ్వడం చూస్తే అవకతవకలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. కొన్ని సెంటర్లలో ఒక్కరు కూడా అర్హత సాధించకపోవడం, పరీక్షలు రాసిన 719 మందికి ఒకే మార్కులు రావడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. టీజీపీఎస్సీ నిర్వాహకం వల్లే గ్రూప్ వన్ అబాసపాలైందని తెలిపారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు తమ వారిని కీలకమైన ఉద్యోగాల్లో నియమించుకునేందుకే ఇంటర్వ్యూ విధానానికి స్వస్తి పలికారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 29 తెచ్చి బిసి, ఎస్సి, ఎస్టి రిజర్వేషన్లు అమలు కాకుండా చేశారని ధ్వజమెత్తారు. గ్రూప్ వన్ పరీక్షలను హైకోర్టు ఆదేశాల మేరకు మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుద్దని రాజకీయ జోక్యంతోనే గ్రూప్ వన్ భ్రష్టు బట్టి పోయిందని విమర్శించారు. అవకతవకలపై న్యాయ విచారణ జరుపకుంటే తమ ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ తప్పు అమెరికన్ యూరోపియన్ యూనియన్ దేశాల్లో జరిగితే బహిరంగంగా ఉరితీస్తారని స్పష్టం చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ నేతలు నందగోపాల్ యాదగిరి చంద్రమౌళి విష్ణు మోడీ పగిలి సతీష్ ప్రభాకర్ సాజిదా తదితరులు పాల్గొన్నారు.

## సనా గార్డెన్‌లో మిలాద్ ఉన్ నబీ ఊరేగింపుపై నిర్వహించిన కో-ఆర్డినేషన్ సమావేశంలో పాల్గొన్న సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆదివారం మిలాద్ ఉన్ నబీ ఊరేగింపును పురస్కరించుకుని ముందు జాగ్రత్త చర్యగా శుక్రవారం సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా అధ్యక్షతన చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సనా గార్డెన్‌లో కో-ఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సౌత్ జోన్ అదనపు డి.సి.పి.,ఏ.సి.పి.లు, ఇన్‌స్పెక్టర్లు,బల్దియా,విద్యుత్,ఆర్ అండ్ బి అధికారులు,సుమారు 150 మంది నిర్వాహకులు,వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.సి.పి. స్నేహ మెహ్రా మాట్లాడుతూ ఈ ఊరేగింపులో 100వరకు ఆర్గనైజర్లను గుర్తించడం జరిగిందని, ఇందులో 50నుంచి 60 మందివరకు ఆర్గనైజర్లు ఊరేగింపులో పాల్గొనే ప్రజలకు ఆహార పొట్లాలను పంపిణీ చేస్తారని, 12 జల్సా కార్యక్రమాలు,38 మత ర్యాలీలు,ఊరేగింపునును పాత నగరంలో రెండు గ్రూపులుగా విభజించడం జరిగిందని,ఊరేగింపు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు ఆర్గనైజర్లు, ప్రజలు తమ పోలీసులకు పూర్తి సహకారం అందించాలని డి.సి.పి. స్నేహ మెహ్రా కోరారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగానే అభివృద్ధి పనులు

## - ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మోండా డివిజన్ లో పర్యటించి కోటి 34 లక్షల రూపాయల వ్యయంతో మూడు చోట్ల చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ముందుగా బండిమెట్ లో 39.60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, జైన్ టెంపుల్ సమీపంలో 49.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు, రాజేశ్వరి థియేటర్ వెనుక 45 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శంఖుస్థాపన చేశారు. ముందుగా స్థానికంగా ఉన్న పలువురు వ్యాపారులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కు శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలువురు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా విద్యుత్ స్తంభాలపై కుప్పలుగా ఉన్న కేబుల్ వైర్లు, క్రిందకు వేలాడుతున్న వైర్లతో ప్రమాదం పొంచి ఉన్నదని ఎమ్మెల్యే కు విన్నవించారు. స్పందించిన ఆయన వెంటనే కేబుల్స్ తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గతంలో ఈ ప్రాంతంలో పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా మోండా డివిజన్ లోని బండి మెట్ ప్రాంతంలో డ్రైనేజీ, రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు గుర్తించడం జరిగిందని చెప్పారు. వారి సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ లైన్ లను నిర్మించడం జరిగిందని, నేడు నూతన రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో కోట్ల రూపాయల వ్యయంతో రోడ్ల నిర్మాణం, అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల ను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో సంవత్సరాల నుండి పరిష్కారానికి నోచుకోని అనేక దీర్ఘకాలిక సమస్యలను బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పరిష్కారం చూపినట్లు వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఈ సీసీ




రోడ్ల నిర్మాణం పూర్తయితే 30 సంవత్సరాల వరకు లైఫ్ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి డాకు నాయక్, కార్పొరేటర్ దీపికా, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డి ఈ మహేష్, వాటర్ వర్క్స్ డీజీఎం ఆశిష్, శానిటేషన్ డి ఈ వెంకటేష్, ఎలెక్ట్రికల్ ఏఈ వరలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, రాములు, ఓడెల సత్యనారాయణ, జయరాజ్, మహేష్ యాదవ్, మహేందర్, హన్మంతరావు తదితరులు ఉన్నారు.



IN THE COURT OF THE
HON'BLE 1St SENIOR CIVIL
JUDGE CITY CIVIL COURT
AT: HYDERABAD
O.P No. 89 OF 2025

Between:
K.Venkat, & another
.. .Petitioner No.1 & 2
AND
1.M/s. HDFC Life Hyderabad
2. All Concerned ..Respondents.
To
All Concerned

Please take notice that the petitioners K.Venkat, S/o. Late K.Gangulu, has filed the above SOP for grant of succession certificate, above the Hon'ble court for receiving the shares laying to the credit HDFC life New Annuity Policy vide Policy No. 25128803, dated 05.08.2022 in the name of the deceased mother Kandawaru Saraswathi W/o. late K. Gangulu entitled to succeed therefore persons having any objections for the succession in favour of the petitioners are any interest of claim in the above said shares may appear before the above Hon'ble court either personally or through advocate on 06-10-2025 at 10:30 AM with documents of claims and along with supporting proofs. Otherwise above OP will be heard and decided on Merits.

//By ORDER OF COURT//
M/s Danam.Ranuka,
Advocate
H.No.1-10-191/A/2, Street No.7,
Ashok Nagar, Hyderabad-500029.
Cell: 9666077116

# ఉద్యమకారుల మండలాల యాత్రను విజయవంతం చేయాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమ కారుల హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ 584 మండలాల యాత్ర ను నేటి ఉదయం 9 గంటలకు ఎల్ బి నగర్ లోని శ్రీకాంత చారి విగ్రహం వద్ద ప్రారంభం చేస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ పేర్కొన్నారు.. ఈ యాత్ర కరపత్రం ను బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను రెండు సంవత్సరాలు గడిచిన నెరవేర్చకపోవడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తించకుంటే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటాడని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, నాయకులు దయానంద్ , వీరస్వామి, రజనీ కాంత్, సు దర్శన్ , జగన్ యాదవ్, తాడూరి గగన్ కుమార్ ,జానకి రెడ్డి,శ్యామల, భాను ప్రకాశ్ రెడ్డి,రాజేందర్, పుట్నాల కృష్ణ, శివ కుమార్ నేత, ఆర్ పి ఐ పార్టీ ప్రధాన కార్యదర్శి గొల్ల పల్లి నాగరాజు, సురేష్ బాబు. తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన డా. పి. నిఖిలా రెడ్డి

## చేనేతకారులకు మరింత చేయూతనివ్వాలి జయేష్ గుప్తా

సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన లిజాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన 2025ని, మిసెస్ బెల్లెజా తెలంగాణ ఫస్ట్ రన్నరప్ డా. పి. నికిలా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలు లో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను ఆమె తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు.భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని డా. పి. నికిలా రెడ్డి. అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు చేనేతకారులను ప్రోత్సహించాలని కోరారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈ నెల 16వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు



# కూకట్‌పల్లి నియోజకవర్గంలో తీవ్ర ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపట్టాలి

- జిహెచ్ఎంసి కమిషనర్ కు ఎమ్మెల్యే మదన కృష్ణారావు వినతి పత్రం
- ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ప్రారంభించకపోతే మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రజలతో కలిసి ధర్నా నిర్వహిస్తాం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నెలరోజుల లోపు ఫ్లైఓవర్ నిర్మాణ పనులను చేపట్టకపోతే కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించేందుకు సిద్దంగా ఉన్నాము అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తిచేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ కు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధిలో ముందు కు సాగుతున్న కూకట్ పల్లి నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది అని అన్నారు. ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి వరకూ కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఫైతేనగర్, బాలానగర్ వై జంక్షన్, ఐడీఎల్–స్వాన్ లేక్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్, వై జంక్షన్ , జేఎన్టీయూ జంక్షన్, వసంత్ నగర్ –గోకుల్ ప్లాట్స్ హైటెన్షన్ జంక్షన్లలో తీవ్ర ట్రాఫిక్ రద్దీ నెలకొంటుంది అన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూకట్ పల్లి నియోజకవర్గంతో పాటు నగరంలోని అనేక ప్రాంతాల్లో నూతన ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, లింక్ రోడ్లు, వంటివి అందుబాటులోకి తీసుకువచ్చి ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నాము అని తెలిపారు. మరికొన్ని ప్రాంతాల్లోను ఫ్లైఓవర్లు, లింక్ రోడ్ల నిర్మాణం, రోడ్ల విస్తరణ తదితర పనుల కోసం నిధులను మంజూరు చేసి టెండర్లు పిలిచి పనులను కూడా అప్పగించడం జరిగింది. ఫతేనగర్ ఫ్లైఓవర్ విస్తరణ. రైల్వే అండర్ పాస్ల నిర్మాణం కోసం రైల్వేశాఖ ఎన్వోసీలను కూడా సాధించడం జరిగిందన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి విస్తరణ రైల్వే అండర్ పాస్ రోడ్డు, బాలానగర్ వై జంక్షన్ విస్తరణ అండర్ పాస్ నిర్మాణం, జేఎన్టీయూ జంక్షన్ అభివృద్ధి తదితర పనులకు గత ప్రభుత్వ హయాంలోనే టెండర్ల ప్రక్రియ కూడా పూర్తిచేయడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వం మారి 18నెలలు గడుస్తున్నా ఇంత వరకూ పనులలో ఎలాంటి పురోగతి లేకపోవడం, కనీసం పనులను మొదలుపెట్టక పోవడంతో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులతో నిత్యం నరకం ప్రజలు అనుభవిస్తున్నారు. కావున వెంటనే పనులను మొదలు పెట్టాలని కోరుతున్నాము అని అన్నారు. మాకు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి ప్రజా సమస్యలను అధికార, ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లే అవకాశం కల్పించాలని కోరుతున్నామన్నారు.

# 'మిలాద్ ఉన్ నబీ జల్సా' కార్యక్రమానికి ఆహ్వానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 14వ తేదిన మౌలాలి అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించనున్న 'మిలాద్ ఉన్ నబీ జల్సా' కార్యక్రమానికి హాజరు కావాలని కార్యక్రమ నిర్వాహకులు మహ్మద్ ఉస్మాన్, ఖాజా జోయబుద్దీన్ లు కోరారు. ఈ మేరకు శుక్రవా రం వారు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఎంబీసీ కార్పొ రేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ లను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మహ్మద్ ఉస్మాన్, ఖాజా జోయబుద్దీన్ లు మాట్లాడుతూ...గత సంవత్సరాలుగా తమ ఆధ్వర్యంలో మౌలాలిలో మిలాద్ ఉన్ నబీ జల్సా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత వంశీ ముదిరాజ్, మారుతీ ప్రసాద్,జయరాం, రాజు, జియా తదితరులు పాల్గొన్నారు

# తులసీ భవన్ ఉపాధ్యాయుల సందడి !



ముషీరాబాద్,మేజర్న్యూస్ : త్యాగరాయగానసభలో ఓయూ పరిధిలోని తులసీ భవన్ ఉపాధ్యాయులు సందడి చేసారు. స్కూల్, కాలేజీ , విశ్వవిద్యాలయాలకు సంబంధించి 40మంది ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించారు.ఆచార్య ఇ.పురుషోత్తం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్, ఆచార్య ముత్యంరెడ్డి,ఆచార్య కోట్ల హనుమంతరావు, ఆచార్య రాములు, ఆచార్య రేఖారాణిలను సత్కరించారు. ఆచార్య రాధ, ఆచార్య రత్నశ్రీ,డా.వందన, యశోద, డా.రిజ్వాన బేగం, ఆచార్య ధారేశ్వరి, ఆచార్యప్రదీప్‌కుమార్, డా.వందనలు 'సత్యహరిశ్చంద్ర' నాటకాన్ని ప్రదర్శించారు.

# కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :అచ్చంపేట నియోజక వర్గ శాసన సభ్యులు చిక్కుడు వంశీ కృష్ణ శుక్రవారం శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానము సందర్శించి స్వామి వారి నీ దర్శనం చేసుకున్నారు.ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు కొండ్రా సంతోష్ కుమార్, తోకటి కిరణ్ కుమార్ స్వాగతం పలికి స్వామీ వారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహింప చేసి వేద పండితుల ఆశీర్వచనము ప్రసాదములు అందచేశారు.

## భవన నిర్మాణ అనుమతులు వేగంగా మంజూరు చేయాలి

**: జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ వెల్లడి**
**టౌన్ ప్లానింగ్ అధికారులకు కమిషనర్ సూచన**




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): టౌన్ ప్లానింగ్ అధికారులు మరింత మెరుగ్గా పని చేస్తూ భవన నిర్మాణ అనుమతులు వేగంగా మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్‌తో కలిసి టౌన్ ప్లానింగ్ విభాగం కార్యకలాపాలను జోనల్ లు, సర్కిల్ ల వారిగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ శుక్రవారం సమీక్షించారు.భవన అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు, కోర్టు కేసులు, ప్రజా ఫిర్యాదులు, లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించాలని, ప్రమాదం సంభవించకముందే చర్యలు చేపట్టాలన్నారు. అనుమతులు లేకుండా సెల్లార్ తవ్వకాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగం బాగుందని, పారదర్శకతతో మరింత బాగా పని చేసి, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు.సమావేశంలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, అదనపు సీసీపీలు, ఏసీపీలు హాజరయ్యారు.

# భగత్ సింగ్ నగర్ వైకుంఠధామాన్ని మోడల్ గ్రేవ్ యార్డ్‌గా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లు అంతిమ సంస్కారం కోసం రూ.కోట్లు వెచ్చించి వైకుంఠధామాలకు శ్రీకారం చుట్టి గొప్ప గౌరవం కల్పించారని, అందులో భాగంగానే భగత్ సింగ్ నగర్ వైకుంఠధామాన్ని మోడల్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్దుతామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం 128 చింతల్ డివిజన్ కి చెందిన సంక్షేమ సంఘాల నాయకులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని భగత్ సింగ్ నగర్ వాసులు కలిశారు. ఈ సందర్భంగా స్మశాన వాటికను అభివృద్ధి పరచాలని, చెట్ల పొదల తొలగింపు, నీటి సౌకర్యం, స్మశాన వాటికలోని మౌలిక వసతులు, స్నానాల గదుల నిర్మాణం, కాపలాదారుడి ఏర్పాటు, దహన వాటిక, స్టోర్ రూమ్, వాచ్ మెన్ రూమ్, వాహనాల పార్కింగ్, గ్యాలరీ వంటి ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు వైకుంఠధామాలకు కోట్లాది రూపాయల నిధులతో అన్ని విధాలుగా అభివృద్ధి పరిచామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా భగత్ సింగ్ స్మశాన వాటికను అభివృద్ధి పరిచి సమీప కాలనీ వాసులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేగ కృష్ణమూర్తి చింతల్, చంద్రా నగర్, భగత్ సింగ్ నగర్, దుర్గయ్య నగర్, రంగా నగర్, స్టార్ లైట్ అపార్ట్మెంట్, స్ఫూర్తి నగర్, ఆదర్శ నగర్, వైఎంఎస్ కాలనీ, సాయి కాలనీ, శివా నగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బైకుల చోరీకి పాల్పడుతున్న యువకుల అరెస్ట్

చందానగర్,మేజర్ న్యూస్ : జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాలు దొంగతనం చేస్తూ పట్టుబడ్డ నిందితులను చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు.దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం క్రైమ్ పోలీసులు వెల్లడించారు.బీరంగూడ కు చెందిన తూర్పాటి సాయి కుమార్(21) ,మన్నే సాయి కిరణ్ (19)వీరు జల్సాలు చేస్తూ కూలీ పనుల్లో వచ్చిన డబ్బులు సరిపోవడం లేదని బైకులు దొంగతనం చేసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించి జల్సాలు చేయాలని నిర్ణయించుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు.చందానగర్, మియాపూర్, కూకట్ పల్లి, %ఖూఎదీ% కాలనీ, గచ్చిబౌలి,సంగారెడ్డి టౌన్ పి. యస్ మొ.న పోలీస్ స్టేషన్ పరిధిలలో 14 బైక్‌లు దొంగిలించారు.గురువారం చందానగర్ పాపిరెడ్డి కాలనీలో దర్యాప్తులో భాగంగా పోలీసులు తనిఖీలు చేస్తుండగా వీరు పట్టుబడ్డారు.ఈ క్రమంలో వారిని విచారించగా చేసిన నేరాలను ఒప్పుకున్నారు.వీరి నుంచి హీరో గ్లామర్ మోటార్ సైకిల్, ఒక షైన్ , ఒక యమహా బైక్, ఒక %ఁఅశీ% బైక్ ,ఒక యాక్టివా స్కూటీ, ఒక %చీూ%160 బైక్,ఒక డీలక్స్ బైక్, రెండు ఫ్యాషన్ ప్రో బైకులు,రెండు ఫ్యాషన్ ప్లస్ బైకులు,మూడు స్ప్లెండర్ బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.బైక్ దొంగలను



పట్టుకున్న పోలీస్ సిబ్బందిని డిఐ భాస్కర్ పర్యవేక్షణలో ఎస్ఐ నరసింహారెడ్డి హెడ్ కానిస్టేబుళ్ళు శ్రీనివాస్ రెడ్డి, సాదిక్ అలీ, కానిస్టేబుళ్ళు బుచ్చి రెడ్డి, ప్రభాకర్, విట్టలయ్య బైక్ దొంగలను పట్టుకున్నారు. ఈ మేరకు క్రైమ్ సిబ్బందిని మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ కుమార్ అభినందించారు.

# నాలా డైవర్షన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 130 సుభాష్ నగర్ డివిజన్ ఫాక్స్ సాగర్ లో మురుగునీరు కలవకుండా చెరువును సంరక్షిస్తూ సుమారు 2.40 కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న నాలా డైవర్షన్ పనులను శుక్రవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫాక్స్ సాగర్ లో మురుగు నీరు కలవకుండా ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న కాలనీలోని మురుగును డైవర్షన్ చేసేందుకు చేపడుతున్న పనులు దాదాపు డెబ్బై శాతం పూర్తయ్యాయని అన్నారు. మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసినట్లయితే చెరువు పరిరక్షణతో పాటు మత్స్యసంపద పెంపొందించుకోవచ్చని, అటు ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటుచేయవచ్చని, ఆ వైపుగా అధికారులు త్వరితగతిన పనులు పూర్తయ్యేలా వేగం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రామా రావు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఫెరోజ్, దుర్గా రావు, ఇస్మాయిల్, కుంట సిద్ధిరాములు, కమలాకర్, తోకల నగేష్ రెడ్డి, మధు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ది కొలాసియం "క్యూరేటెడ్ కారిడార్స్: వార్డ్‌రోబ్ ఎడిట్"

హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశంలోనే అతిపెద్ద లగ్జరీ హెూమ్ ఇంటీరియర్స్ డెస్టినేషన్ ది కొలాసియం "క్యూరేటెడ్ కారిడార్స్" తాజా ఎడిషన్‌ను నిర్వహించింది. ఈసారి వార్డ్రోబ్ స్టైలింగ్ పై ప్రత్యేక దృష్టి సారించారు. దర్షనా తుల్షన్ ఆధ్వర్యంలో, డివిషా ఖైతాన్ (చీజ్ %ం% ఛేజ్ వ్యవస్థాపకురాలు) నేతృత్వంలో వార్డ్రోబ్ స్టైలింగ్ వర్క్‌షాప్ జరిగింది.ఈ సందర్భంలో హైప్కిక్స్ లగ్జరీ స్నీకర్స్, షీతల్ జవేరి బై విత్తలదాస్ జువెలరీ, డిజైన్ ఎరా పాప్ అప్ వంటి కురేటెడ్ పాప్-అప్స్ కూడా ఆకర్షణగా నిలిచాయి. లగ్జరీ వార్డ్రోబ్‌లు, ఫ్యాషన్, ఆర్ట్ మరియు స్టైలింగ్‌ను కలిపి చూపిన ఈ అనుభవం డిజైన్ ప్రేమికులు, ఆర్కిటెక్ట్‌లు, హై-ఎన్‌ఐలు కోసం ప్రత్యేకంగా నిలిచింది.



## సీఎంఆర్ఎఫ్ పథకం పేద ప్రజలకు కొండంత అండ



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. తెలంగాణలో అమలవుతున్న సీఎంఆర్ఎఫ్ పథకం పేద కుటుంబాల ప్రజలకు కొండంత అండగా నిలుస్తుందని బోరబండ కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో భాగంగా డివిజన్ పరిధిలోని ఎస్ఆర్టీనగర్‌కు చెందిన ఫాతామా బానుకు మెరుగైన చికిత్స నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన 2.5 లక్షల విలువ గల ఎల్ఓసీ లెటర్‌ను హబీబా సుల్తాన శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫాతిమా బాను అనారోగ్యంతో బాద పడుతు చికిత్స చేయించుకోలేని పరిస్థితిని తెలుసుకున్న బాబా ఫసియుద్దీన్ మంత్రి వివేక్ వెంకట్ స్వామికి పరిస్థితిని వివరించి బాధితురాలికి మెరుగైన చికిత్స అందడానికి అవసరమైన చర్యలు తీసుకున్నారు. బాబా కృషి ఫలితంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఎల్ఓసీ లెటర్‌ను నేడు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు హిదాయత్ ఖాన్, దేవేందర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్రస్థాన్‌కు స్థలం కేటాయించండి




ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. 36 బస్తీలు, 14 మజ్జీద్‌లకు చెందిన ముస్లీం కుటంబాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కబ్రిస్థాన్ ఏర్పాటు సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మజ్జీద్ కమిటీ సభ్యులు, మత పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. బోరబండ డివిజన్ ఆజంనగర్‌లో గల మజ్జీద్ ఏ అమీన అబ్దుల్లా నసీర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకురుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 20 సంతవ్సరాలనుండి మత పెద్దలు చేస్తున్న కబ్రిస్థాన్ ఏర్పాటు ప్రయత్నం నేటికి కార్యరూపం దాల్చకపోవడం మా అందరిని ఎంతో బాధిస్తుంది. ఆ నాటి నుండి ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు వస్తున్నారు హామీలు ఇస్తున్నారు. మేము సైతం సంబంధిత శాఖ మంత్రులు, అధికారుల చుట్టు తిరిగి అలసిపోయాము. ఎన్నో ముస్లీం కుటుంబాలు ఎదుర్కుంటున్న కబ్రిస్థాన్ ఏర్పాటు సమస్యకు వెంటనే పరిష్కారం లభించేవిధంగా నిర్ధిష్ట ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కబ్రిస్థాన్ ఏర్పాటుకు స్థలం కేటాయించేంతవరకు మా పోరాటం ఆగదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మజ్జీద్ సదర్ మునీర్ ఖాన్‌తో పాటు 13 మజ్జీద్‌ల సదర్లు, బోరబండ డివిజన్ కబ్రిస్థాన్ కమిటీ సభ్యులు యండి.ఉస్మాన్, సిరాజుద్దీన్, ఖరీం, షంషీర్, ముఖరం, షరీఫ్, జహంగీర్ ఖాన్, మోహిజ్, అబుజర్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీ జనసోత్సవ కార్యక్రమానికి కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 131 కుత్బుల్లాపూర్ డివిజన్, పద్మనగర్ ఫేస్-2 సెయింట్ మేరీ సిరో-మలబార్ కాథలిక్ చర్చి సభ్యులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన నిర్వహించే సెయింట్ మేరీ జనసోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమలో బ్లాక్ ఎ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ గౌడ్, పులి సందీప్ గౌడ్, ఫాదర్ మణు, మిస్టర్ లేజీ, మిస్టర్ జర్జ్, మిస్టర్ జోమీ తదితరులు పాల్గొన్నారు..

# మరో కేరళను తలపించిన గీతం ఓనం వేడుకలు

## లొట్టలేయించిన ఓనం సద్య - ఆకట్టుకున్న సంప్రదాయాల ఉత్సాహం - అలరించిన పోటీలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రస్తుతం మనమెక్కడ ఉన్నాం? కేరళలోనా లేదా హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోనా? అనే సందేహాన్ని లేవనెత్తేలా ఓనం వేడుకలను శుక్రవారం గీతం విద్యార్థులు నిర్వహించారు. మరో కేరళను తలపించేలా సాగిన ఈ వేడుకలను గీతం స్టూడెంట్ లైఫ్ లోని అన్వేషణ విద్యార్థి విభాగం నిర్వహించింది. కేరళ యొక్క గొప్ప సాంస్కృతిక సంప్రదాయాలను గౌరవించడానికి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సమావేశమవడంతో, ప్రాంగణం అంతా పండుగ వాతావరణంతో ఉత్సాహంగా మారింది.గీతం కేఫ్ లో వడ్డించిన సాంప్రదాయ ఓనం సద్య, వివిధ రకాల ప్రామాణికమైన రుచికరమైన వంటకాలతో కూడిన గొప్ప శాఖాహార విందుతో వేడుకలు ప్రారంభమయ్యాయి. గీతం కుటుంబాన్ని ఒకే టేబుల్ పైకి తీసుకువచ్చే ఓనం యొక్క నిజమైన స్ఫూర్తిని %-% కలిసి ఉండటం, కృతజ్ఞత, ఆనందాన్ని %-% ఈ సద్య ప్రతిబింబించింది.విందు తరువాత, కేరళ సంప్రదాయాల ఉత్సాహం, కళాత్మకత, సమగ్రతను ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనలు, పండుగ కార్యకలాపాలతో వేడుకలు కొనసాగాయి. వీటికి టగ్ ఆఫ్ వార్, ట్రెజర్ హంట్, పుష్-అప్స్ ఛాలెంజ్, కొబ్బరి కాయలను పట్టుకోవడం, బంగాళాదుంప సంచిలో కాళ్లు పెట్టి గెంతడం, అరటి పళ్లను అధిక సంఖ్యలో తినడం, మ్యూజికల్ చైర్స్, లెమన్-స్పూన్, రీల్ కాంపిటీషన్ వంటి పోటీలు జతకలిసి, విద్యార్థుల ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. కేరళకు చెందిన సాంప్రదాయ పెర్కషన్ బృందం అయిన చెల్లమేళం ,దాని శక్తివంతమైన లయలతో గీతం ప్రాంగణం లోని వాతావరణం మరింత ఉత్తేజపూరితంగా మారింది. ఇక శివాజీ ఆడిటోరియంలోని వేదిక నృత్యం, సంగీతం, సమాజ స్ఫూర్తితో కూడిన కార్యక్రమాలతో సజీవంగా మారి, ఆనందం, సమ్మిళితత్వాన్ని ప్రసరింపజేసింది. ఈ కార్యక్రమానికి గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, వివిధ పాఠశాలల డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొనడం, ఈ వేడుక స్ఫూర్తిని మరింత పెంచింది.సాంస్కృతిక వైవిధ్యం, సమ్మిళితత్వం, సమగ్ర విద్యార్థి జీవితం పట్ల గీతం హైదరాబాద్ నిబద్ధతను ప్రతిబింబించే ఇంత శక్తివంతమైన వేడుకను నిర్వహించినందుకు అన్వేషణ బృందం చేసిన కృషిని విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు ప్రశంసించారు. ఈ ఓనం వేడుకలు సంప్రదాయాన్ని గౌరవించడమే కాకుండా,వైవిధ్యంలో ఏకత్వాన్ని పెంపొందించాలనే విశ్వవిద్యాయల దృక్పథాన్ని బలోపేతం చేశాయి.ఇందులో పాల్గొన్న వారందరికీ ఆనందం, సంస్కృతి, ఐక్యత యొక్క విలువైన జ్ఞాపకాలను మిగిల్చాయి.

## చేనేత వస్త్రాలను ధరించండి - హస్త కళాకారులకు ఉపాధిని కల్పించండి : శైలజ రామయ్యర్

-ముషీరాబాద్ మేజర్ న్యూస్:రాం నగర్ లో చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి అస్త కళాకారులకు ఉపాధిని కల్పించాలని హ్యాండ్లూమ్ వీవర్స్ కోపరేటివ్ సొసైటీని ఆదుకోవాలని ప్రోత్సహించాలని ఇండస్ట్రీస్, కామర్స్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, టెస్కో వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ రామయ్య విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం టెస్కో ఆధ్వర్యంలో రాంనగర్ లోని రాజ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగంపై ఆధారపడిన చేనేత కళాకారులు తయారుచేసిన నాణ్యమైన వస్త్రాలకు మార్కెటింగ్ కల్పించటం, వినియోగదారులకు నాణ్యమైన చేనేత వస్త్రాలు సరసమైన ధరలకు అందించటమే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం (టెస్కో%u+ూజూ%) పనిచేస్తుందన్నారు. సెప్టెంబర్ 12వ తేదీ నుంచి నవంబర్ 11వ తేదీ వరకు రెండు నెలల పాటు కొనసాగే ఈ వస్త్ర ప్రదర్శనలో 50%, 60%, 70% ప్రత్యేక తగ్గింపు ధరలలో అమ్మ కాలు జరుపబడుచున్నవని తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చేనేత వస్త్రాలైన పోచంపల్లి, ఇక్కత్, గద్వాల, నారాయణపేట, గొల్లభామ పట్టు చీరలు, సీకో చీరలు మరియు కాటన్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్ రెడీమేడ్స్, లుంగీలు, టవళ్ళు దుప్పట్లు మరియు కలంకారి, ఖాదీ వస్త్రాలతో పాటు రాజమండ్రి, వెంకటగిరి, బందరు,



ధర్మవరం చీరలు ప్రదర్శనకు ఉంచడం జరిగిందన్నారు. రాంనగర్ పరిసర ప్రాంతాలలోని ప్రజలతోపాటు జంట నగరాలలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన చేనేత వస్త్రాలు అతి తక్కువ ధరలలో పొందా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టెస్కో మేనేజింగ్ డైరెక్టర్లు రఘునందన్ రావు, ఓ ఎస్ డి రతన్ కుమార్, టెస్కో ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, ప్రెసిడెంట్ విజయ్ కుమార్, డివిజనల్ మార్కెటింగ్ అధికారి కళింగ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్లు సందీప్ జోషి, కేటి చారి, మాధవి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# రామోజీ విశ్వ నరుడు పుస్తకావిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పత్రికా రంగంతో పాటు అనేక రంగాలను సృష్టించి వాటిని నూతనమైనటువంటి దిశలో తీసుకువచ్చిన టువంటి మహా తపస్వి రామోజీరావు అని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు....రామోజీ పరమపదించిన తర్వాత రామోజీ రావు గురించి ప్రముఖులు సామాన్య ప్రజలు స్పందించి కొనియాడిన విశేషాలతో కూడిన రాసిన సంకలనం, జీవిత విశేషాల సంకలనాన్ని రఘు ఆరికపూడి పుస్తకాన్ని విరచిత రామోజీ విశ్వనరుడు పుస్తకాన్ని హైదరాబాద్ రాంనగర్ లోని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసంలో ఆయన ఆవిష్కరించారు.. రామోజీ రావు గొప్ప మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియడారు... నిస్వార్థభావంతో సమాజంలో మార్పు కోసం కృషి చేసిన వ్యక్తి రామోజీరావు, ఎన్ని కష్టాలు వచ్చినా నమ్ముకున్న సిద్ధాంతం కోసం అచెంచలమైన విశ్వాసంతో కృషి చేసిన మహానుభావుడు ప్రముఖ పాత్రికేయుడు రామోజీ రావు అని ఆయన అన్నారు... విశ్వమానవవాది రామోజీరావు ను మరోసారి స్మరించుకున్న న్నారు...బ్లూ బుక్ ట్రస్ట్, రఘు ఆరికపూడి సేవా ట్రస్టు సంయుక్తంగా "విశ్వనరుడు రామోజీ" పుస్తకం ని రూపొందించిన్నట్లు పుస్తక సంపాదకులు, రఘు ఆరికపూడి సేవ ట్రస్టు సంస్థ చైర్మన్ రఘు అరికపూడి తెలిపారు.. డాక్టర్ లెనిన్ ధనిశెట్టి సహకారంతో ఈ సంకలనం తీసుకుచ్చినట్లు ఆయన వివరించారు... రామోజీ రావు వివిధ రకాలుగా ఈ సమాజానికి అందించిన సేవలు భవిష్యత్తు తరానికి అందించాలనే సత్ సంకల్పం తో పుస్తకం తీసుకుని రావడం జరిగిందని రఘు ఆయన తెలియజేశారు.రామోజీ రావు పరమపదించిన తరువాత ఉన్నత స్థానాలలో ఉన్న ప్రముఖులు మొదలుకొని సామాన్య ప్రజల వరకు స్పందించి "నివాళులు" అర్పించారో , వారి యొక్క విశిష్టత ని ఎలా కొనియాడారో తెలిపే వివరాలతో పాటు, వివిధ పత్రికల్లో రామోజీ రావు జీవిత విశేషాలను, ఈ సమాజానికి అందించిన సేవలతో కూడిన కథనాల సమాచారాన్ని సంకలనం చేసి ప్రచురించిన 114 పేజీల పుస్తకమే ఈ "విశ్వనరుడు రామోజీ" పుస్తకమని ఆయన తెలిపారు.. ఈ పుస్తకం ని ప్రతి ఒక్కరూ చదవాలని రఘు కొరారు.. ఈ కార్యక్రమంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కో ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ గారు, హాస్య బ్రహ్మ శంకర నారాయణ, ప్రముఖ సంఘ సేవకులు రితీష్ జాగీర్దార్, సామాజిక వేత్త మహేష్ దయ్యాల తదితరులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గోవును జాతీయ జంతువుగా ప్రకటించి గోవధ నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని బిజెపి సీనియర్ నాయకులు చికోటి ప్రవీణ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నమో మిషన్ వందే గౌమ దారం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గో రక్షణలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, గోవు లేకుంటే హైందవత్వం లేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గోవధ అడ్డు లేకుండా సాగిందన్నారు. దీని కారణంగానే బిఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గోవదను నిషేధించకుంటే గత ప్రభుత్వ గతే పడుతుందని హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఆర్డర్ ను బేకాతరు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం కు మద్దతుగా నడుస్తుందని ఆవేదన చెందారు. గోరక్షకులపై కేసులు, బెదిరింపులు అధికమవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గోరక్షణకు పూనుకోకుంటే తామే రక్షణ కమిటీలు ఏర్పాటు చేసుకొని గోవదలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. నేషనల్ ఫౌండర్ మెంబర్ గంప ప్రేమ్ కుమార్ శైలజ , నమో మిషన్ వందే గోమాత ఫౌండర్ అధ్యక్షుడు వీరమద్విరాజ్, సహ వ్యవస్థాపకులు కవిత హైందవి, ఉపాధ్యక్షులు పూర్ణ శాంతి గుప్తా, లక్కరాజు సురేష్ కుమార్, పవన్ గుప్తా ,భరత్ కుమార్, ప్రశాంత్, శ్రవణ్ కుమార్ , జ్ఞానేశ్వర్, ఉదయ్, శ్రవణ్, దత్తు తదితరులు పాల్గొన్నారు

# లక్కరాజుకు సత్కారం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కాళోజీ 111జయంతి సభలో బద్రుక కాలేజీలో తెలుగు ప్రాధాన్యత ఆధ్యాత్మికతలో గల సైన్స్ విశ్వ నియమాలు విశ్వ రహస్యాల గురించి తెలుపుతూ మోటివేషన్ స్పీచ్ ఇచ్చారు ఈ సందర్భంగా బద్రుక కాలేజీ వారు డాక్టర్ లక్కరాజు నిర్మల ను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గొంటి పెద్ద మల్లేష్ యాదవ్ 23వ వర్ధంతి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొంటి పెద్ద మల్లేష్ యాదవ్ 23వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఎల్లారెడ్డి గూడ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కేవీపీ రామచంద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎల్లారెడ్డి గూడ, అమ్మవారి టెంపుల్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుడు గొంటి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గొంటి కుమార్ చౌదరి యాదవ్, గొంటి రవీందర్ యాదవ్, గొంటి విక్రమ్ యాదవ్ ,గొంటి సాయినాథ్ యాదవ్ , కిట్టు గౌడ్ , రామ గౌడ్, శీను, వినోద్ ,వేణు తదితరులు పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలను నివారించినప్పుడే ఆడ పిల్లలను సంరక్షించేందుకు ఎంతో వీలుకలుగుతుంది-డా. అండెకార్ శ్రీనివాస్







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నేటి సమాజంలో ఆడపిల్లల సంరక్షణ ఎంతో ప్రశ్నార్థకంగా మారిందని, సమాజానికి ఆడ పిల్లలే ఎంతో పట్టుగొమ్మల ని,భ్రూణ హత్యలను నివారించినప్పుడే ఆడ పిల్లలను సంరక్షించేందుకు ఎంతో వీలుకలుగుతుందని మోర్డ్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు,సంఘ సేవకులు డా. అండెకార్ శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఆడ పిల్లల సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మధ్యాహ్నాం శంషాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మోర్డ్ స్వచ్ఛంధ సంస్థ,రేషి క్లీనిక్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. హిమబిందు అధ్యక్షతన ఆడ పిల్లల సంరక్షణ అవగాహన సదస్సు,ఉచిత హెల్త్ క్యాంపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలు సమాజంలో ఎంతో కీలక పాత్రను పోషిస్తున్నారని,నేడు ఆడ పిల్లలపట్ల చిన్నచూపును చూపడం సమాజానికే ఎంతో సిగ్గుచేటన్నారు. సమ సమాజం అభివృద్ధి చెందాలంటే ఆడపిల్లలను గౌరవించాల్సిన అవసరం ఎంతో ఉందని, భ్రూణ హత్యలనుకూడా పూర్తిగా నివారించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరు నడుంబిగించాలన్నారు. రాను రాను ఆడ పిల్లల సంఖ్య దేశంలో తగ్గుముఖం పట్టడం ఎంతో దురకృష్టకరమైందని,ఈ విషయంపై సమాజంలో చైతన్యం తీసుకురావల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రముఖ స్కిన్ స్పెషలిస్ట్ డా. దివ్య చందన ప్రసంగిస్తూ సమాజంలో ఆడపిల్లల పాత్ర ఎంతో కీలకమని,ఆడపిల్లల సంరక్షణకు ప్రతి ఒక్కరు శంఖారావం పూరించి,ఆడపిల్లలకు అండగా నిలిచి,ఆడ పిల్లల సంఖ్య తగ్గుముఖం పడకుండా సమాజంలో తగిన చైతన్యం తీసుకురావల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సమాజానికి ఆడ పిల్లలే పట్టుగొమ్మలని,ఇంట్లో ఆడపిల్లలు లేకపోతే, ఆ ఇళ్లు బోసిగా కనిపిస్తోందన్నారు. ఆడ పిల్లలకు అండగా నిలిచేది మగ పిల్లలే కావడంతో, మనకు తల్లి,తండ్రి ఏవిధంగా మార్గదర్శకులుగా నిలుస్తారో, అదేవిధంగా ఆడ పిల్లలకు మగ పిల్లలుకూడ అండగా నిలిస్తే, ఆడపిల్లలను పూర్తిగా సంరక్షించినట్లు అవుతుందన్నారు. సినీ నటి,ప్రముఖ డెర్మాటాలాజీ నిపుణులు డా. లాక్ష్య నాయుడు మాట్లాడుతూ ఆడ పిల్లలు తాము అందంగా లేమని,నల్లగా ఉన్నామంటూ నిరాశకు గురికావద్దని,మన మనస్సు ఏప్పటికి స్వచ్ఛంగా ఉండాలన్నారు. ఆడ పిల్లలను సంరక్షించే బాధ్యతను మగ పిల్లలే తమ భుజస్కంధాలమీద ఉంచుకున్నప్పుడే,సమాజంలో ఆడ పిల్లలకు పూర్తి స్వేచ్ఛ లభిస్తుందన్నారు. ప్రముఖ సంఘ సేవకుడు,రాంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ,మిస్టర్ తెలంగాణ డా. గంజి మల్లేష్ ప్రసంగిస్తూ సమాజం తమకు ఏమిచ్చిందనికాదని,తాము సమాజానికి ఏమి చేశామో గుండెమీద చేయి వేసుకుని ఆలోచించాలన్నారు. తాను రాంపల్లి గ్రామ సర్పంచ్‌గా ఉన్నప్పుడు గ్రామాన్ని పూర్తిగా ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దానని,గ్రామ ప్రజల అవసరాలను పూర్తిగా తీర్చిదిద్దినందుకే,తన గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా,ఉత్తమ సర్పంచ్‌గా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి, తనను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఉత్తమ గ్రామ సర్పంచ్‌గా గుర్తించి, అవార్డును అందజేసిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. హిమ బిందు మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడ పిల్లలను సంరక్షించేందుకు చేయి చేయికల్పి చేయూతను ఇవ్వాలని,భ్రూణ హత్యలు ఆడ పిల్లల సంఖ్య తగ్గించేందుకు ప్రధాన కారణంగా నిలుస్తుందని ఆమె ఆవేదనను వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ మిస్ యూనివర్స్ సృజనాకుమారి, ఎస్. దుర్గా భవాని తమదైన శైలీలో ముఖ్య అతిథుల సందేశాలకు సరికొత్త భాష్యంను సమకూర్చి,వారిని ఎంతో ప్రశంసల్లో ముంచేత్తారు. అంతేగాక మోర్డ్ స్వచ్ఛంధ సంస్థ చేపడుతున్న పలు సామాజీక సేవలపట్ల ప్రత్యేకంగా డా. ఏ. శ్రీనివాస్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులందరిని శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఉచిత హెల్త్ క్యాంపును నిర్వహించగా, కళాశాల విద్యార్థినులను ప్రముఖ స్కిన్ స్పెషలిస్ట్,కాస్మోటాలాజీ వైద్య నిపుణులు ప్రత్యేకంగా వారిని పరీక్షించి, వారికి తగిన వైద్య సలహాలు,సూచనలు ఇచ్చి,దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ భాను ప్రకాష్‌తోపాటు వైద్య సిబ్బంది,కళాశాల అధ్యాపకులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# జీహెచ్‌ఎంసీ ఎస్సెట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఆవిష్కరణ

- ఎస్సెట్ మేనేజ్‌మెంట్‌లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేలా వ్యవస్థ
- సాంకేతికత దన్నుగా ట్రాకింగ్ సులభం.. వస్తువులు భద్రం
- ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ వస్తువుల సత్వర జారీకి అవకాశం.
- అందుబాటులోకి కొత్త వ్యవస్థతో అధికారులు, ఉద్యోగులు హర్షం




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : ఇకనుంచి అధికారులు, ఉద్యోగులకు ఇచ్చే ఎలక్ట్రానిక్ వస్తువుల సమగ్ర జాబితాను జీహెచ్‌ఎంసీ డిజిటలైజ్ చేయనుంది. ఇందుకోసం టీజీ ఆన్లైన్ నహాకారంతో ఎస్సెట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ను కొత్తగా రూపకల్పన చేసి జీహెచ్ఎంసీ ఆవిష్కరించింది. ఈ విధానంలో వస్తువుల పర్యవేక్షణ, నిర్వహణ మెరుగుపడనుంది.జీహెచ్‌ఎంసీలో ప్రస్తుతం మాన్యువల్ వివరాలు నమోదు చేసి, కంప్యూటరీకరణ చేస్తుండగా ఇక నుంచి వస్తువులకు సంబంధించి ఇండెంట్ నుంచి ఆమోదం, జారీ వరకు అంతా వెబ్సైట్ లో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంది.సాధారణంగా సంస్థలోని అన్ని సెక్షన్లకు అవస రాన్ని బట్టి కంప్యూటర్ ప్రాసెసింగ్ యూనిట్(సీపీయూ), మానిటర్, కేబుళ్లు, మౌస్లు, ప్రింటర్లు, జిరాక్స్ యంత్రాలు వంటివి ఐటీ విభాగం సమకూరుస్తోంది. హెూదాను బట్టి కొందరు అధికారులకు ల్యాప్ టాప్ లు , మొబైల్ ఫోన్ లు , ట్యాబ్ లు ఇస్తారు. పలువురు అధికారులు, కొన్ని విభాగాలు ఆయా వస్తువులు తరచూ తీసుకుంటున్నట్టు గుర్తించారు. అంతకుముందు ఎప్పుడు వస్తువులు ఇచ్చామన్న వివరాలు ఇచ్చామన్న పూర్తిస్థాయి సమాచారం ఐటీ విభాగం వద్ద లేకపోవడం వల్లే కొంతమేర దుర్వినియోగం జరుగుతుందన్న అంచనాకు వచ్చారు.ఈ పద్దతికి చెక్ పెట్టేలా డిజిటలైజేషన్ నిర్ణయం తీసుకున్నట్టు జీహెచ్‌ఎంసీ తెలిపింది. ఫలితంగా ఎస్సెట్ ( వస్తువుల) మేనేజ్మెంట్ లో




పారదర్శకత, జవాబుదారీతనం పెరగనుంది. ఉద్యోగులకు కేటాయించిన వస్తువు ఎవరి వద్ద ఉందో సులభంగా ట్రాకింగ్ చేయవచ్చు. వస్తువుల బదిలీ, తిరిగి తీసుకోవడం సులభతరం కానుంది. అదే విధంగా ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ వస్తువుల సత్వర జారీకి వీలు కలుగుతుంది. సాంకేతిక దన్నుగా తెచ్చిన ఈ కొత్త వ్యవస్థ పట్ల జిహెచ్‌ఎంసి అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.లిడిజిటలైజేషన్ తో వస్తువుల సమాచారం చిటికెలో....మాన్యువల్ విధానంలో ఉద్యోగులకు ఇచ్చిన వస్తువుల వివరాలను తెలుసుకోవాలంటే అనేక రిజిస్టర్లను తిరిగేయాల్సి వచ్చేది. చాలా సమయం పట్టేది. ఏ వస్తువు ఎవరి దగ్గర ఉందో తెలుసుకోవడం కష్టంగా ఉండేది.ఈ విధానంలో వస్తువుల డిజిటలైజేషన్ తో ఒక్క క్లిక్ దూరంలో సమాచారం లభిస్తుంది.ఏ విభాగం,అధికారి ఏ వస్తువు కోసం ప్రతిపాదన పెట్టారు..? ఎప్పుడు సరఫరా చేశాం..? తదితర వివరాలు ఇక నుంచి వెబ్సైట్ లో నమోదు కానున్నాయి. ఫలాన వస్తువు కావాలన్న విజ్ఞప్తి నుంచి దానిని పరిశీలించి ఐటీ విభాగం అధికారులు ఆమోదం, సరఫరా వరకు అన్ని వివరాలు వెబ్సైట్ లో ఉంటాయి. సంబంధిత విభాగం, అధికారులకు సరఫరా చేసే ముందు ప్రతి వస్తువుపై బార్ కోడ్ అంటిస్తారు. దానిని స్కానింగ్ చేస్తే వివరాలు వెబ్సైట్ లో ఎంటర్ కానున్నాయి. దీంతో ఎవరు ఎప్పుడు ఏ వస్తువు తీసుకున్నారన్నది సులువుగా తెలుస్తుంది.

## భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి

### కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో భూగర్భ డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారిందని స్థానిక కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ జలమండలి జనరల్ మేనేజర్ హరిశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్ పరిధిలోని పలు కాలనీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సబ్దార్‌నగర్ ఇ బ్లాక్, కెఎస్ నగర్, అల్లాపూర్ జెకెపాయింట్, హరినగర్, 60 ఫీట్ రోడ్ గాయత్రీనగర్, హరిహర టెంపుల్ రోడ్, తులసినగర్, వంటి పలు ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ శిధిలావస్తకు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే జనప్రియ నగర్‌లో మంచినీరు కలుషితమవుతుందని కార్పొరేటర్ మనేజ్ దృష్టికి తీసుకుని వెల్లారు. వెంటనే జలమండలి జనరల్ మేనేజర్ స్పందించి తక్షణ చర్యలు తీసకుంటామని, అవసరమైన నిధులు మంజూరు చేసి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## ఫాతిమా బానుకు ఆర్థిక సహాయం

### సిఎమ్ఆర్ఎఫ్ (ఎల్‌ఓసి) ఇచ్చిన మంత్రి వివేక్ వెంకటస్వామి



బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గం, బోరబండ డివిజన్‌లోని ఎన్‌టీఆర్ నగర్ నివాసి జెబ్ ఫాతిమా బాను అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం కోరగా స్థానిక కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ స్పందించి వెంటనే తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామితో మాట్లాడి చికిత్స నిమిత్తం (ఎల్ఓసి లెటర్ ఆఫ్ క్రెడిట్) రూ. 2,50,000 రూపాయలను సాంక్షన్ లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ లెటర్‌ను జెబ్ ఫాతిమ బాను తండ్రి వసీంఖాన్‌కు స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమని హబీబా సుల్తాన అందజేసారు. ఈ కార్యక్రమంలో హిదయత్ ఖాన్, చెట్టి దేవేందర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ ఊరేగింపుపై సౌత్ ఈస్ట్ జోన్ ఆధ్వర్యంలో కో-ఆర్డినేషన్ సమావేశంలో డి.సి.పి. చైతన్యకుమార్.....




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మిలాద్ ఉన్ నబీ ఊరేగింపును పురస్కరించుకుని శుక్రవారం సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. చైతన్యకుమార్ ఆధ్వర్యంలో జోన్‌కు సంబంధించిన ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లులతో ప్రత్యేకంగా జోన్ అదనపు డి.సి.పి. కె.శ్రీకాంత్‌తోకల్సి ప్రత్యేకంగా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈనెల 14వ తేదిన ఆదివారంం నిర్వహించే మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో పాల్గొనే పలు సంస్థల నిర్వాహకులతో ప్రశాంత వాతావరణంలో ఊరేగింపును నిర్వహించుకోవాలని,ర్యాలీలవల్ల ఏలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఊరేగింపులో డి.జె.ల వాడకం,రోడ్డుమీద బైక్ స్టంట్,అధిక శబ్దంవచ్చేవిధంగా రెచ్చగొట్టేచర్యలకు పాల్పడినవారిమీద కేసులు నమోదు చేయవల్సి వస్తోందని డి.సి.పి. హెచ్చరించారు.

# సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

## పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్: సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. రూ.6 కోట్ల 50 లక్షల రూపాయలతో ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్, కూకట్పల్లి డివిజన్ల లో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, మాధవరం రోజా దేవి రంగారావు, జూపల్లి సత్యనారాయణ రావు తో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కి గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినది అని తెలియచేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణము చిల్డ్రన్ పార్క్ నిర్మాణం చేపడుతున్నామని, పీజేఆర్ నగర్ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ చిల్డ్రన్ పార్క్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ,నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు సూచించారు. అందరూ విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని, కాంక్రీట్ కికారణ్యం లో పార్క్ లు ఎంతగానో ఉపయోగపడతాయి అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండ

## - అంజన్ కుమార్ యాదవ్



రహ్మత్‌నగర్..మేజర్‌న్యూస్. రాష్ట్ర ప్రజలు ఎదుర్కుంటున్న కుటుంబ పోషన సమస్యల పరిష్కారానికి అవసరమైన సంక్షేమ పథకాలు అమలు పరుచాలన్నదే కాంగ్రెస్ పార్టీ ఎజండ అని టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి అంజన్ కుమార్ స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలోని రహ్మత్‌నగర్ చౌరస్త, శ్రీరాంనగర్, కార్మికనగర్, ఎస్పీఆర్‌హిల్స్‌లో ఏకేవై ఫౌండేషన్ వారు శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరిక్ష శిబిరాలను అంజన్ కుమార్ యాదవ్ సందర్శించి ప్రజలకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి పాలన పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేసింది. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఆరు గ్యారెంటీల సంక్షమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని వెల్లడిస్తు జూబ్లీహిల్స్ నియోజకవర్గం నేడు ఇంత అభివృద్ధి చెందిదంటే పీజేఆర్ చేసిన కృషి ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమానికి చేసిన పోరాటం నేటికి ప్రజలు మరచిపోలేదంటే కాంగ్రెస్ పార్టీపై వారికి ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో హస్తం పార్టీని గెలిపించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాజిగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ తరలించ వద్దని నిరసన

## తరలిస్తే ఆందోళనలు ఉధృతం చేస్తాం - కార్పొరేటర్ శ్రవణ్ హెచ్చరిక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి, సబ్ రిజిస్టర్ ఆఫీసును ఇంటిగ్రాటెడ్ క్యాంపస్ పేరుతో ఇక్కడినించి తరలిం చ వద్దని కోరుతూ శుక్రవారం డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. వీరు చేపట్టిన నిరసన కార్య క్రమానికి మల్కాజిగిరి డివిజన్ కార్పొ రేటర్ శ్రవణ్ మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి డాక్యుమెంట్ రైటర్స్ అసోసి యేషన్ ప్రతినిధులు, కార్పొరేటర్ శ్రవణ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వాజ్ పేయ్ నగర్ నుండి తరలిస్తే అనేక మంది ఉపాధి కోల్పోవటంతో పాటు, ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతారని తెలిపారు. ఒక వేళ తరలిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని కార్పొరేటర్ హెచ్చరిం చారు. అంతే కాదు ఇది మల్కాజ్గిరి ప్రజల ఆత్మగౌరవ పోరాటం అన్నారు. మల్కాజిగిరి అభివృద్ధిని అడ్డుకుంటే తాను సహించబోన న్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చు కోక పోతే, అందరిని కలుపుకొని ఉద్యమం చే స్తానని చెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ వెల్ఫేర్ అసైసియేషన్ అధ్యక్షుడు వి.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చేకొండ నరేష్ బాబు, ఉపాధ్యక్షులు వంశీ, సుందర్, మహిళా అధ్యక్షురాలు కుమారి, ఉపాధ్యక్షులు సుందరి, ట్రెజరర్ ఈశ్వర్, కోశాధికారి నజీర్, న్యాయవాదులు రంజిత, రామ్ రెడ్డి, రమణమూర్తి, ఫారూక్, శ్రీధర్ నాయుడు, కృష్ణ, పాండియన్, రూప, సుధీర్, సాయి, నరేష్, చింటూ అలియాస్ రాజశేఖర్, కృష్ణ, ఉడత నవీన్, జనార్ధన్, దుర్గాభవాని, రాజు, వైశ్య, శ్రీను, సాయిశ్రీనివాస్, శ్రీకర్, సంతోష్ జైన్, సుమన్, నన్ను ఉపేందర్ రెడ్డి మనోజ్ చారి, రందీర్ యాదవ్, సంతోష్ యాదవ్, వంశీధర్,నాసిర్, ఈశ్వర్ ప్రసాద్, మురళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్‌పల్లి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం బోయిన్పల్లి డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి బోయిన్పల్లి లోని షేర్ గల్లి నేమ్ బోర్డ్ నూతన మదరసాను ప్రారంభించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయిన్పల్లి డివిజన్లోని గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇందులో భాగంగానే హస్మత్ పెట్ చెరువు అభివృద్ధి, ఈ ప్రాంతం వర్షాలు వచ్చినప్పుడు మునగకుండా కల్వర్టు నిర్మాణం ..రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ దాదాపు 90 శాతం పనులు పూర్తి చేసుకున్నామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో పెండింగ్ పనులు కూడా పూర్తి చేస్తామని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్.. మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసిద్దీన్, సీనియర్ నాయకులు ముక్కాల నర్సింగరావు, ఇజాజ్, జంగయ్య, హరినాథ్, పోచయ్య, బలవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ప్రాథమిక అంశాలు నేర్చుకునేందుకు టీఎల్ఎం మేళా : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : విద్యార్థులు పాఠ్యాంశాల్లో ప్రాథమిక అంశాలు నేర్చుకునేందుకు, ఉపాధ్యాయులు బోధన పద్ధతుల్లో వినియోగించేందుకు టీఎల్ఎం(టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మేళాలు ఎంతో ఉపయోగపడతాయని, టీచర్ల ప్రతిభకు దిక్సూచిలా పని చేస్తాయని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శుక్రవారం శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన టీఎల్ఎం మేళాను ఆయన ప్రారంభించారు.పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుభాష్ చంద్రారెడ్డి ని కార్పొరేటర్ రాగం ఆహ్వానించి సత్కరించారు.అనంతరం ఆయన ఉపాధ్యాయులు వివిధ రకాల ఆకృతులతో తయారు చేసిన చిత్రాలను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ టీచర్లు వివిధ రకాల ఆకృతులతో తెలుగు, గణితం, ఇంగ్లిష్‌కు సంబంధించిన చిత్రాలు విద్యార్థులు సులభమైన పద్ధతిలో అర్థం చేసుకునేలా రూపొందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మేళాలు ఉపాధ్యాయుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలు వెలికి తీయడమే కాకుండా సరికొత్త అంశాలు విద్యార్థులకు తెలిపేలా ప్రయోజనం చేకూరుతుందన్నారు .సంఖ్యాశాస్త్రంలో విద్యార్థుల నైపుణ్యాలను పెంచడం, బోధనలో కొత్త ఆలోచనలు పద్ధతులను అన్వేషించడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు గమనించి విద్యార్థులందరికీ సులభంగా అభ్యసించవచ్చు ఉపాధ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, శేరిలింగంపల్లి జెడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ రాములు, మాదాపూర్ ప్రధానోపాధ్యాయులు బసవలింగం,%ు=జూహీూ% స్టేట్ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్, %ు=జూహీూ% మండల ప్రెసిడెంట్ పవన్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, గోపి నగర్ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు శివరాజ్, సురభికాలనీ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి, సురభికాలనీ ఎంపీపీఎస్ మాజీ ఎస్ఎంసీ ఛైర్మెన్ బస్వరాజ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కర్ణ, దుర్గ భవాని, కేశవరెడ్డి, సీ.ఆర్.పి భాగ్యమ్మ, రాములు, నరేందర్, శ్వేతా, అర్జునయ్య, యూసుఫ్, శివశంకర్, %ూాఎణజ% ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# రేణుకాఅగర్వాల్‌ను హత్యచేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి-ఎమ్మెల్యే టి. రాజాసింగ్ డిమాండ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: కూకట్‌పల్లిలో రేణుకా అగర్వాల్ అనే గృహిణిని అతి దారుణంగా హత్య చేసిన నిందితులను పోలీసులు వెంటనే అరెస్టుచేసి,నిందితులను కఠినంగా శిక్షించాలని గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని,పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే టి. రాజాసింగ్ ప్రత్యేకంగా రేణుకా అగర్వాల్ గృహానికివెళ్ళి, కుటుంబ సభ్యులను ఓదార్చి,తగిన సానుభూతిని వ్యక్తంచేశారు. నిందితులు ఎంతటివారైనా వదిలిపెట్టవద్దని,నిందితులను పట్టుకోవడంలో ఆలస్యం జరిగితే,బాధితులు మరింత భయాందోళనకు గురిఅవుతారని,పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే పట్టుకుని,కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు

# పిల్లల్లోనూ పెరుగుతున్న క్యాన్సర్ కేసులు

- 18 ఏళ్లలోపు వారిలో ప్రపంచంలో ఏటా 4 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు, ● ఆలస్యం అయ్యేకొద్దీ ప్రాణాంతకం,
- పిల్లల క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా కామినేని ఆస్పత్రి క్యాన్సర్ నిపుణుల వెల్లడి,




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: మన దేశంలో చిన్న పిల్లల్లో కూడా క్యాన్సర్ కేసులు ఎక్కువ అవుతున్నాయని, ప్రతియేటా కనీసం 50-75 వేల కొత్త కేసులు నమోదవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ కేసుల సంఖ్య 4 లక్షలకు పైగా ఉంటోంది. 2030 నాటికి ఈ సంఖ్య ఏకంగా 2కోట్ల వరకు చేరుకోవచ్చని పరిశోధకుల అంచనా . ప్రతియేటా సెప్టెంబర్ మాసాన్ని పిల్లల క్యాన్సర్ అవగాహన మాసంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యం లో పిల్లలకు ఎలాంటి లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులు అప్రమత్తం కావాలి, ఏ సమయంలో వైద్యులకు చూపించాలన్న విషయాలను నగరం లోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి చెందిన పలువురు వైద్య నిపుణులు తెలిపారు. ప్రాథమిక దశలోనే గుర్తిస్తే క్యాన్సర్ను సులభంగా జయించగలమని, అదే ఆలస్యం అయ్యేకొద్దీ ప్రాణాంతకం అవుతుందని చెప్పారు. ఆస్పత్రిలో జెనెటిక్స్, మాలిక్యులర్ మెడిసిన్ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అనీ క్యూ హసన్ మాట్లాడుతూ, "పిల్లల్లో ప్రధానంగా లుకేమియా, లింఫోమా, కేంద్రనాడీ వ్యవస్థలో కణితులు ఉంటున్నాయి. కొన్నిరకాల పరిస్థితుల వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుంది. వాటిలో న్యూరోఫైబ్రోమటోసిస్, రెటినోబ్లాస్టోమా, బెక్విత్-వీడ్మన్ సిండ్రోమ్, ఫాంకోనీ అనీమియా, లి-ఫ్రైమెని సిండ్రోమ్, వాన్ హిపెల్-లిండౌ (వీహెచ్ఎల్) డిసీజ్, డౌన్ సిండ్రోమ్ లాంటివి ఉన్నాయి. ఈ సమస్యలు వచ్చినప్పుడు కణితులను అణిచివేసే జన్యువులు మ్యుటేషన్కు గురవుతాయి. లేదా క్రోమోజోమ్లలో తేడాలు కనిపిస్తాయి. దానివల్ల లుకేమియా, మెదడు క్యాన్సర్, సర్కోమాల్లాంటి క్యాన్సర్లు వస్తాయి. సాధారణంగా పిల్లలకు ఏదైనా అనారోగ్యం వస్తే పిల్లల వైద్యుల వద్దకు తీసుకెళ్తారు. వాళ్లు అనుమానించినప్పుడు జన్యుకౌన్సెలింగ్కు తీసుకొస్తారు. అప్పుడు వారికి జన్యుపరమైన పరీక్షలు చేస్తే కొన్ని రకాల క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించగలం. అలా గుర్తిస్తే అప్పుడు వారిని చికిత్సకు పంపుతాం" అని వివరించారు. కన్సల్టెంట్ పీడియాట్రీషియన్, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ కంచన్ ఎస్. చన్నావర్ మాట్లాడుతూ'పిల్లలు పుట్టకముందే వారు పిండం దశలో ఉండగానే కొన్ని రకాల కణాలు క్యాన్సర్ కణితులుగా రూపాంతరం చెందుతాయని తెలిపారు. మెడికల్ ఆంకాలజిస్ట్ ఎస్. జయంతి మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో పిల్లలు, పెద్దలు అని లేకుండా ఏ వయస్సు వారికైనా క్యాన్సర్ వస్తోంది. మన దేశంలో పిల్లలకు వస్తున్న మొత్తం క్యాన్సర్ కేసుల్లో 5% మన తెలుగు రాష్టాల్లోనే ఉంటున్నాయి. పిల్లలకు వచ్చే మొత్తం క్యాన్సర్ కేసుల్లో 5-10% కేసులకు జన్యుపరమైన కారణాలు ఉంటున్నాయి. తల్లిదండ్రులు లేదా సమీప బంధువుల్లో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే, పిల్లలకు కూడా సంక్రమించే అవకాశం వుంది. పిల్లలకు నొప్పి లేని కంతులు గాని, కడుపులో గట్టిగ తగలడం గాని, జ్వరం, బరువు తగ్గడం, తలనొప్పి, వాంతులు, కనుగుడ్లు తెల్లగా మారడం, రక్తస్రావం గాని ఉంటే వైద్యులని సంప్రదించాలి. తగిన పరీక్షలు చేసిన తర్వాత నిర్ధారణ చేస్తారు. లక్షణాలను త్వరగా గుర్తించగలిగితే పిల్లల క్యాన్సర్లను చాలావరకు తగ్గించవచ్చు. మనం తినే ఆహారంలో కాలుష్య అవశేషాలు ఉండడం వాళ్ళ, రేడియేషన్, మద్యపానం వీటన్నింటివల్ల పిల్లలకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది. కామినేని ఆస్పత్రిలో అన్నిరకాల క్యాన్సర్లకు నిర్ధారణ పరీక్షలు, పలు రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా ఉచితంగా కూడా వీటికి చికిత్సలు అందిస్తారు. అందువల్ల సమాజంపై పెనుభారంగా మారుతున్న ఈ క్యాన్సర్ మహమ్మారిని అడ్డుకోవడానికి, ముఖ్యంగా భవిష్యత్తు తరాల మీద క్యాన్సర్ పడగనీడ పడకుండా ఉండడానికి, ఒకవేళ పడినా వెంటనే వ్యాధిని తగ్గించడానికి తల్లిదండ్రులు తగిన అవగాహనతో వెంటనే స్పందించాలి" అని సూచించారు.

## మిల్లేనియల్స్ జనరేషన్-జెడ్ ఉద్యోగ రంగం నాయకులు కోచ్‌లుగా మారాలి: హెచ్ఎంఏ అధ్యక్షుడు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సెంటర్ ఫర్ ఆర్గనైజేషన్ డెవలప్మెంట్ (సిఓడి) హైదరాబాద్ మేనేజ్మెంట్ అసోసియేషన్(హెచ్ఎంఏ) సంయుక్తం గా బి.ఎల్. మహేశ్వరి స్మారక ఉపన్యాసాన్ని సిఓడి ఆవరణలో నిర్వహించాయి. సిఓడి వ్యవస్థాపకులు, దూరదృష్టి కలిగిన నిర్వహణ నిపుణుడు డాక్టర్ బి.ఎల్. మహేశ్వరి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ నాయకులు, విద్యావేత్తలు, వృత్తి నిపుణులు హాజరయ్యారు. స్వాగత ప్రసంగంలో సిఓడి సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్ కందుల, సిఓడి యొక్క గొప్ప వారసత్వాన్ని ప్రస్తావించి, నిర్వహణ గురువు డాక్టర్ ఎం.ఎల్. మహేశ్వరి కి నివాళులు అర్పించారు. వారి దూరదృష్టి, ఆలోచనా నాయకత్వం తరతరాల వృత్తి నిపుణులకు ప్రేరణగా నిలుస్తోందని పేర్కొన్నారు. హెచ్ఎంఏ అధ్యక్షులు అల్వాల దేవేందర్ రెడ్డి "ఆజ్ఞాపన నుండి శిక్షణ వైపు: సంస్థాగత నాయకత్వంలో కొత్త దశ" అనే అంశంపై ప్రసంగించారు. నాయకత్వం ఇప్పుడు ఆదేశాలు, నియంత్రణ నుంచి సహకారం, అనుభూతి పంచుకోవడం, భాగస్వామ్య నిర్ణయాలకు మారిందని తెలిపారు. మిల్లేనియల్స్ జనరేషన్-జెడ్ ఉద్యోగ రంగంలోకి అడుగుపెడుతున్న వేళ నాయకులు కోచ్‌లుగా వ్యవహరించి యువత అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. హెచ్ఎంఏ పరిశ్రమ%-%విద్యా రంగాల మధ్య వారధిగా నిలుస్తోందని ఆయన వివరించారు. పరిశ్రమ సిద్ధత కార్యక్రమం ద్వారా విద్యార్థులు విద్యాసంస్థల నుంచి ఉద్యోగ రంగంలోకి సులభంగా మారేలా సన్నద్ధం అవుతున్నారు. వృత్తి నైపుణ్యాలతో పాటు సమాజ సిద్ధత కార్యక్రమంను కలిపి యువత సమగ్ర అభివృద్ధి సాధిస్తోంది. ప్రత్యేకమైన పాఠ్య ప్రణాళిక, బోధనా విధానంతో రూపొందించిన వ్యాపార అభివృద్ధి కార్యక్రమం విద్యార్థుల ఆలోచనలను ఉద్యోగాన్వేషకుల నుంచి ఉద్యోగ సృష్టికర్తలుగా మార్చుతోంది. ఈ కార్యక్రమాల ద్వారా యువత కేవలం వృత్తి నిపుణులుగా కాకుండా, దేశ నిర్మాణ కర్తలు, మార్పు దాతలుగా తయారవుతున్నారని ఆయన చెప్పారు. 2013 నుంచి సిఓడి%-%హెచ్ఎంఏ మధ్య ఉన్న అనుబంధం మరింత బలపడుతూ, నాయకత్వం, సృజనాత్మకత, పరిశ్రమ%-%విద్యా రంగాల అనుబంధాన్ని బలోపేతం చేస్తోందని ఆయన వివరించారు. సిఓడి అధ్యక్షురాలు డాక్టర్ సునీత మహేశ్వరి ముఖ్య అతిథి వక్తను పరిచయం చేస్తూ, తన తండ్రి డాక్టర్ బి.ఎల్. మహేశ్వరి నిర్వహణ సంస్థాగత అభివృద్ధి రంగాలకు చేసిన విశిష్టమైన సేవలను స్మరించారు. సిఓడిని దేశంలో అగ్రగామి సంస్థగా తీర్చిదిద్దడంలో ఆయన కృషిని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా వి హబ్ సంస్థ ప్రధాన నిర్వాహక అధికారి సీత పల్లచోల్ల "డబ్బుకు మించి మూలధనం: నెట్‌వర్కులు మరియు కథనాలు" అనే అంశంపై ఉపన్యాసం అందించారు. డబ్బుకు మించి నమ్మకం, సంబంధాలు, పంచుకున్న కథనాలు వంటి అమూర్తమైన మూలధనం సృజనాత్మకత, స్థిరమైన వృద్ధి, సంస్థాగత బలోపేతంలో ఎంత ముఖ్యమో ఆమె వివరించారు. తెలంగాణ మహిళా వ్యాపారవేత్తల విజయకథలను పంచుకుంటూ, వారి ప్రయాణం ద్వారా వచ్చిన ప్రేరణను అందరితో పంచుకున్నారు. సిఓడి %-% హెచ్ఎంఏ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం డాక్టర్ బి.ఎల్. మహేశ్వరి చిరస్మరణీయ దృష్టిని మాత్రమే కాకుండా, ఆధునిక నిర్వహణ చర్చలకు అర్థవంతమైన వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి హెచ్ఎంఏ మాజీ అధ్యక్షుడు శ్యామ్ మోహన్ అనంతుల, వింగ్ కమాండర్ ఎ. భరత్ భూషణ్, నాగేశ్ విశ్వనాథం, రమేష్ వెముగంటి, శ్రవణ్ మదాప్ హాజరయ్యారు. హెచ్ఎంఏ కార్యదర్శి వాసుదేవన్ జి ధన్యవాదాలు తెలియజేసి కార్యక్రమాన్ని ముగించారు.

# ఉద్యమకారుల ధర్నా




తెలంగాణ ఉద్యమకారుల జే ఏ సి మహా ధర్నా నిర్వహించింది. ఇందిరాపార్క్ వద్ద గల ధర్నా చౌక్ లో ఈ కార్యక్రమం జరిగింది. ప్రొ. హరగోపాల్ ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డ్ 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని జే ఏ సీ నేతలు కోరారు. సుల్తాన్ యాదగిరి బత్తుల సోమయ్య పద్మ మాధవి గంగిరాజు మల్లేశ్ కే.రాజెంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్

## బీజేపీ కార్యాలయంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఏర్పాట్లపై సమావేశం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 17న జరగబోయే విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంకు సంబంధించిన ఏర్పాట్లపై బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని అడ్లురి రవీంద్ర చారి మరియు విశ్వకర్మ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇప్పటికే 2003 సంవత్సరం నుండి విశ్వకర్మ కుటుంబాల చేతివృత్తుల గౌరవార్థం సన్మాన కార్యక్రమాలు, విశ్వశాంతి కోసం యాగాలు నిర్వహిస్తూ వస్తున్నట్లు సమావేశంలో గుర్తు చేశారు. ఈ సంవత్సరం విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని జాతీయ పండుగగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జిల్లా కార్యాలయాల్లో జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఇదే సందర్భంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన "విశ్వకర్మ కౌశల్ యోజన" పథకం ద్వారా చేతివృత్తుల కుటుంబాలకు విస్తృత స్థాయిలో ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల సమస్త విశ్వకర్ములు, వృత్తికళాకారులు ఈ మహోత్సవానికి హాజరై తీర్థ ప్రసాదం స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు, కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, బండి సంజయ్ తో పాటు విశ్వకర్మ పెద్దలు, ఇతర రాష్ట్ర నాయకులు మరియు వృత్తి కళాకారులు హాజరుకానున్నారు.

## వంశీరామరాజు పుట్టినరోజు వేడుక




ముషీరాబాద్ మేజర్ న్యూస్: శిరోమణి డా. వంశీ రామరాజు 75 వ పుట్టినరోజు ను అమృతోత్సవం గా జరుపుకున్నారు. ఈ వేడుక త్యాగరాయ గానసభలో జరిగింది. కిన్నెర జీవిత సాఫల్య పురస్కారాన్ని కిన్నెర రఘురాం ఆధ్వర్యం లో వంశీ రామరాజుకు ప్రధానం చేశారు. అభినవోద్దండ విద్యా శంకర భారతి మహా స్వామీ(పుష్పగిరి) ముఖ్య అతిధిగా హాజరయ్యారు డా. కే వీ రమణా చారి హాజరయ్యారు. డా. వంగూరి చిట్టెన్ రాజు అమెరికా వామరాజు సత్య మూర్తి సింగపూర్ బూరుగుపల్లి వ్యాస కృష్ణ లను ఆత్మీయంగా సత్కరించారు:



ఇక్కడ చెత్త వేయరాదు- అని రాస్తే ఎవ్వరు వింటారు? మోడరన్ గా స్త ంబానికి ఓ మైక్ పెట్టీ ఇక్కడ చెత్త వేస్తే రూ.2 వేలు ఫైన్ ..అంటూ రికా ర్డెడ్ వాయిస్ పెట్టడం నేటి పద్ధతి. ఇలాంటి తమాషా హెచ్చరిక ఎస్ వీ కే లంబాడి బస్తి వద్ద నాలా దగ్గర ఇలాంటి ఏర్పాటు చేశారు జీహెచ్ ఎమ్ సీ ఐడియా సూపర్ అంటున్నారు ఇది చూసినవారు

**:ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# హైదరాబాద్‌లో రిధిరా గ్రూప్ కొత్త ఆవిష్కరణ 3డి ప్రింటెడ్ రిసార్ట్ కమ్యూనిటి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వెల్‌నెస్ ఆధారిత రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ రంగంలో అగ్రగామిగా ఉన్న రిధిరా గ్రూప్ తమ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ రిధిరా జెన్ వద్ద ప్రపంచంలోనే మొట్టమొదటి 3డి ప్రింటెడ్ రిసార్ట్ లివింగ్ కమ్యూనిటీని ప్రారంభించింది. సుస్థిరత, ఆధునిక సాంకేతికత, ఆరోగ్యకర జీవన విధానాన్ని సమన్వయం చేస్తూ భవిష్యత్తు తరాల కోసం సరికొత్త లగ్జరీ నివాసానికి ఈ ప్రాజెక్ట్ మైలురాయిగా నిలుస్తోంది. 3డి ప్రింటింగ్ నిర్మాణ సాంకేతికత వలన అవసరమైన మాదిరినే వినియోగించడం వల్ల వ్యర్థాలు తగ్గుతాయి. స్థానిక వనరులు, రీసైకిల్ పదార్థాల వాడకం సాధ్యమవుతుంది. భారీ యంత్రాలు, కార్మికులపై ఆధారపడకపోవడం వలన ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయి. ఫ్లై యాష్, స్లాగ్ వంటి పదార్థాల వాడకం ద్వారా కార్బన్ ఉద్గారాలు 50% వరకు తగ్గే అవకాశం ఉంది. రిధిరా వెల్నెస్ కమ్యూనిటీలో యోగా స్టూడియోలు, స్పా, టెక్నో జిమ్, సన్‌డెక్ పూల్స్, ప్రాచీన చికిత్సా పద్ధతుల ఆధారంగా రూపొందించిన 'ఓడ్ స్పా' వంటి సౌకర్యాలు ఉంటాయి. నివాసులకు సంపూర్ణ మైండ్‌ఫుల్ అనుభవం, ఆరోగ్యకర జీవనం అందించడమే ప్రధాన లక్ష్యం. "3డి ప్రింటింగ్ ద్వారా బాధ్యతతో కూడిన లగ్జరీకి కొత్త నిర్వచనం ఇస్తున్నాం," అని రిధిరా గ్రూప్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ రిషేష్ మస్తిపురం తెలిపారు. "తక్కువ వ్యర్థాలతో, కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీతో, పర్యావరణహితంగా ప్రాజెక్ట్‌ను వేగంగా పూర్తి చేయడం మా లక్ష్యం" అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో హైదరాబాద్‌ను సుస్థిర లగ్జరీ రియల్ ఎస్టేట్, వెల్నెస్ రంగంలో గ్లోబల్ లీడర్గా నిలబెట్టాలని రిధిరా గ్రూప్ లక్ష్యంగా పెట్టుకుంది.

# హైదరాబాద్‌లో విన్‌ఫాస్ట్ ఇండియా వీఎఫ్6, వీఎఫ్7 ప్రీమియం ఎలక్ట్రిక్ వాహనాలు

## - హైదరాబాద్‌లో మొదటి ఎలక్ట్రిక్ షోరూమ్‌లు ప్రారంభం - 468 - 520 కిలోమీటర్ల రేంజ్, పదేళ్ళ బ్యాటరీ వారంటీతో

హైదరాబాద్, 12 సెప్టెంబర్ 2025: విన్‌ఫాస్ట్ ఇండియా మొదటి ఎలక్ట్రిక్ షోరూమ్‌లను నానేష్ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ప్రారంభించారు. ప్రీమియమ్ ఎలక్ట్రిక్ ఎస్ యూ వీలు వీఎఫ్6, వీఎఫ్7ను పరిచయం చేసింది. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విన్‌ఫాస్ట్ ఇండియా డిప్యూటీ సీఈఓ అరుణోదయ్ దాస్ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధ డిజైన్ స్టూడియోలైన పినిన్‌ఫరినా, టొరినో డిజైన్ రూపొందించిన ప్రీమియమ్ ఎలక్ట్రిక్ ఎస్ యూ వీలు వీఎఫ్6, వీఎఫ్7ను పరిచయం చేశామన్నారు. వీటిని ఒక్కసారి ఛార్జ్ చేస్తే 468 నుంచి 520 కిలోమీటర్ల డ్రైవింగ్ రేంజ్ వస్తాయన్నారు. పదేళ్ల బ్యాటరీ వారంటీ కలదన్నారు. పానోరమిక్ సన్‌రూఫ్, లెవల్–2 అడాస్, 360ళీ కెమెరా, ఏడు ఎయిర్‌బ్యాగ్‌లు, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, లగ్జరీ ఇంటీరియర్లు వంటి ప్రీమియం ఫీచర్లు అసాధారణ డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తాయన్నారు. అదనంగా వీఎఫ్7 మోడల్ ఎఫ్ డబ్ల్యు డీ, ఏ డబ్ల్యు డీ వేరియంట్లలో లభిస్తున్నాయన్నారు. అధిక సామర్థ్యం, శక్తివంతమైన పని తీరు కోసం ఎంచుకునే సౌలభ్యం ఉందన్నారు. వీఎఫ్6 ఎక్స్–షోరూమ్ ధర రూ.16.49 లక్షల నుంచి, వీఎఫ్7 ఎక్స్–షోరూమ్ ధర రూ.20.89 లక్షల నుంచి ప్రారంభం అవుతున్నాయన్నారు. భారత మార్కెట్‌లో మరింతగా బలపడేందుకు దేశవ్యాప్తంగా ఛార్జింగ్, ఆఫ్టర్–సేల్స్ సేవల కోసం రోడ్‌గ్రిడ్, మైటీవీఎస్, గ్లోబల్ అష్యూర్ వంటి సంస్థలతో స్ట్రాటజిక్ భాగస్వామ్యాలను ఏర్పరచుకున్నామని తెలిపారు. బ్యాటరీ రీసైక్లింగ్, సర్క్యులర్ వాల్యూ చైన్ అభివృద్ధి ద్వారా పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు కట్టుబడి ఉన్నట్లు బ్యాట్‌ఎక్స్ ఎనర్జీస్ తో భాగస్వామ్యం చేసుకున్నామన్నారు. 2025 చివరి నాటికి 27 నగరాల్లో 35 డీలర్‌షిప్‌లు, 26 వర్క్‌షాప్‌లతో విస్తరించనున్నామని తెలిపారు. తద్వారా కస్టమర్లకు చాలా సులభంగా సేవలు అందించనున్నామని చెప్పారు. తమిళనాడులోని తూత్తుకుడిలో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న కొత్త తయారీ కేంద్రం ప్రారంభంలో ఏటా 50,000 వాహనాల సామర్థ్యంతో భారత్‌లో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు, బ్యాటరీ ఉత్పత్తితో పాటు ఈవీ




అభివృద్ధిలో తన దీర్ఘకాల పెట్టుబడిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. భారత ఈవీ మార్కెట్ ఒక ఉత్తేజకరమైన మలుపులో ఉందన్నారు. ఎక్కువ మోడల్స్ మార్కెట్‌లోకి వస్తున్నాయన్నారు. మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతున్నందున ప్రస్తుతం 2.5 నుంచి 4 శాతం మధ్య ఉన్న నాలుగు చక్రాల ఈవీల వినియోగం గణనీయంగా పెరుగుతుందన్నారు. పర్యావరణ అనుకూల పరిష్కారాలతో ఈ మార్పును ముందుకు నడిపేందుకు విన్‌ఫాస్ట్ కట్టుబడి ఉందన్నారు. సరికొత్త ఆవిష్కరణలు, పోటీ ధరలు, విజన్తో భారతదేశాన్ని చక్కటి ఆటోమోటివ్ భవిష్యత్తు వైపు నడిపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. **విన్‌ఫాస్ట్ గురించి :** విన్‌ఫాస్ట్ వియత్నాంలోని అతిపెద్ద విన్‌గ్రూప్ జే ఎస్ సీకి చెందిన అనుబంధ సంస్థ ఇది. అందరికీ ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్న పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారు. ప్రస్తుతం విన్‌ఫాస్ట్ పరిధిలో ఎలక్ట్రిక్ ఎస్ యూ వీలు, ఈ–స్కూటర్లు, ఈ–బస్సులు వంటి విభిన్న ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా పంపిణీ, డీలర్‌షిప్ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తూ ఉత్తర అమెరికా, యూరప్, ఆసియా వంటి ప్రధాన మార్కెట్లపై దృష్టి సారించి తన తయారీ సామర్థ్యాలను పెంచుకుంటూ విన్‌ఫాస్ట్ తదుపరి వృద్ధి దశను ప్రారంభించింది.

# రాంసింగ్‌పురా ప్రాంతంలో ఉద్రిక్తత పరిస్థితి.... స్థల విషయంలో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ

- సకాలంలో పోలీసులు రంగప్రవేశంచేసి,ఉద్రిక్తత పరిస్థితులకు అడ్డుకట్ట....
- రెండు గ్రూపులకు చెందిన వారిపై కేసులు నమోదు చేసిన టప్పాచబుత్ర పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓ స్థల విషయంలో నెలకున్న స్వల్ప సంఘటన రెండు గ్రూపులమధ్య ఘర్షణ ఏర్పడడంతో,ఒకరిమీద మరోకరు దాడులకు పాల్పడంతో టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలోని కార్వాన్ రాంసింగ్‌పురాలో శుక్రవారం తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసింది. సకాలంలో కుల్సుంపురా డివిజన్ పోలీసులు రంగంలోకి దిగడంతో ఉద్రిక్తత పరిస్థితులకు అడ్డుకట్టపడింది. ఈ కేసుకు సంబంధించి పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....రాంసింగ్‌పురాలో 16 ఏరకాల స్థలం గత చాలా ఏళ్లుగా వివాదంలో ఉండగా, ఈ స్థలంకు సంబంధించి కోర్టులో కేసు నడుస్తుంది. ఇదిలా ఉండగా శుక్రవారం అనీలా జై షా(75) అనే మహిళ తన సోదరులతో ఉన్న ఆస్థి తగాదాలో తనకు కోర్టుద్వారా 3.08 ఏకరాల స్థలం వచ్చిందని,ఈ స్థల వివాదం కోర్టులో ఉన్నందున సాక్ష్యాధారాలకోసం,అనీలా జై షా తన లాయర్ అయిన వేణుగౌడ్ తోకల్సి స్థలం పరిశీలనకు వచ్చింది. అయితే ఆ సమయంలో ప్రస్తుతం వివాదంలో ఉన్న స్తళం లోనే ఉన్న వ్యక్తులు అనీలా జై షాతోపాటు లాయర్ అయిన వేణు గౌడ్‌ను ఇక్కడినుంచి వెళ్ళిపోవాల్సిందిగా సూచించారు. దీంతో రెండు గ్రూపుల మధ్య తీవ్ర వాగ్వివాదం నెలకొనడంతో,లాయర్ వేణుగౌడ్‌తోపాటు బాలాజీ అనే ఇద్దరిపై దాడి కి పాల్పడడంతో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇదిలా ఉండగా అనీలా జై షా పోలీసులకు తగిన సమాచారం అందించి,పోలీస్ స్టేషన్‌కు వెళ్ళింది. అయితే అనీలా జై షా తరపున ఉన్న యువకులుకూడ దాడికి పాల్పడడంతో కుందన్‌లాల్ అనే వ్యక్తి గాయపడ్డాడు. దీంతో రెండు గ్రూపులు తీవ్ర ఆవేశాలకు దిగడంతో, ఒక్కసారిగా ఈ ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం నెలకుంది. సమాచారం అందుకున్న కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మునవర్ ఆధ్వర్యంలో టప్పాచ బుత్రా,కుల్సుంపురా,గుడి మల్కాపూర్



పోలీస్ ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,పోలీసు సిబ్బంది రంగంలోకి దిగి రెండు గ్రూపులపై లాఠీఛార్జీ చేయడంతో, ఒక్కసారిగా సంఘటన స్థలంనుంచి అందరు పరారయ్యారు. ఇరు వర్గాలవారు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండు గ్రూపుల వారిమీద కేసులు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు టప్పాచబుత్ర ఇన్‌స్పెక్టర్ బి. అభిలాష్ తెలిపారు. ఇదిలా ఉండగా, వివాదస్పద స్థంపై తమకు కోర్టు నుంచి స్టేటస్ కో ఆర్డర్ ఉందని,తమ స్థలంలోకి ఇతరులు ఏలా చొరబడతారని కాచి సంఘం నాయకుడు బల్వీర్‌సింగ్, సురేందర్‌సింగ్,రణ్‌వీర్ సింగ్‌లు తెలిపారు. ఏది ఏమైనా ఉద్రిక్తత పరిస్థితికి దారితీసిన ఈ సీలింగ్ స్థలంకు సంబంధించి,కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికి, ఈ విషయంలో రెవెన్యూ అధికారులు ఏలా స్పందిస్తారో ఏదురుచూడాలి.

# ఏఐసిటీఈతో బ్లూ ఓషన్ కార్పొరేషన్ ఒప్పందం



అమీర్ పేట,మేజర్ న్యూస్: దేశంలో లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ శిక్షణను ప్రోత్సహించడానికి ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటీఈ)తో బ్లూ ఓషన్ కార్పొరేషన్ ఒక ముఖ్యమైన అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.ఈ విషయమై బ్లూ ఓషన్ కార్పొరేషన్ సీఈఓ డాక్టర్ సత్య మీనన్ మాట్లాడుతూ తమ భాగస్వామ్యంతో సంస్థ ఫౌండేషన్స్ ఆఫ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ కోర్సు ఏఐసిటీఈ ఆమోదిత కార్యక్రమాల జాబితాలోకి చేర్చబడిందన్నారు.ఈ కోర్సు అమెరికాలోని అసోసియేషన్ ఫర్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ (ఏఎస్సీఎం) ద్వారా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.గత 28 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా 5 లక్షలకు పైగా నిపుణులకు శిక్షణ ఇచ్చిన తమ సంస్థ ఇప్పుడు భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందని ప్రకటించారు.భారతీయ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సరఫరా గొలుసు విద్యను అందించడమే ఈ విస్తరణ ముఖ్య ఉద్దేశ్యంగా స్పష్టం చేశారు.ప్రస్తుతం భారతదేశ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ పరిశ్రమ వేగంగా వృద్ధి చెందుతోందన్నారు.గతి శక్తి,జాతీయ లాజిస్టిక్స్ పాలసీ వంటి ప్రభుత్వ కార్యక్రమాలు ఈ రంగానికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయని గుర్తు చేశారు. ఈ వృద్ధికి తగ్గట్టుగా, అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన నిపుణుల అవసరం పెరుగుతోందన్నారు.ఇలాంటి సమయంలో తమ భాగస్వామ్యం ఈ రంగానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం ఉదయం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారాకాలనీలో పర్యటించారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆయా ప్రాంతాల్లో వరద చేరింది. దీంతో ఎమ్మెల్యే పర్యటించగా, బస్తివాసులు మాట్లాడుతూ పక్కనే ఉన్న స్మశానవాటికలో వర్షపునీరు నిండిపోయి ఆ వరద బంజారాకాలనీలోని కొన్ని రోడ్లను ముంచెత్తిందన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పడ్డ భారీ వర్షాలకు ఇక్కడ ఒక డ్రైన్ నిర్మించామని, దానివల్ల దాదాపు 15 కాలనీవాసులకు వరదనీటి సమస్యల నుంచి పూర్తిస్థాయిలో విముక్తి లభించిందన్నారు. ప్రస్తుతానికి ఈ వరదనీటి సమస్య కోసం నూతన డ్రైన్స్ మంజూరు చేశామన్నారు. ప్రస్తుతానికి తాత్కాలిక సమస్యల్లో భాగంగా కొంత మేర గోడ కులగొట్టి తాత్కాలిక ఉపశమనం కలిగిస్తామని, ఎక్కడ గోడ తొలగించాలో కాలనీవాసులు నిర్ణయం తీసుకున్న తర్వాత అట్టి గోడ కులగొట్టి అట్టి వరదనీరు డ్రైన్స్ లోకి పంపడం జరుగుతుంది అని అన్నారు. త్వరలోనే నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు ప్రారంభం కావడం జరుగుతుందని, పనులు సకాలంలో పూర్తి అయితే పద్మావతి కాలనీ, హయత్ నగర్ బస్ డిపో, కోర్టు, హయత్ నగర్ ప్రధాన రహదారిపై వర్షపునీరు నిల్వకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, భాస్కర్ సాగర్, అధికారులు హేము నాయక్, సురేష్, నాయకులు రాకేశ్, లక్ష్మణ్, ఇంద్రకరణ్ రెడ్డి, మధు ముదిరాజ్, మనోజ్, అంజమ్మ, శంకర్ నాయక్, దేవరం, మోహన్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు అండ రాచకొండ షీ టీమ్స్ : రాచకొండ సిపి జి.సుధీర్ బాబు

## 214 మంది పోకిరీలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్,



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ (ప్రతినిధి): బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడించే, వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ,వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని అన్నారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యం లో ఈవ్ టీజర్లకు ఈరోజు రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తున్న 214 (మేజర్స్-94 ,మైనర్స్-120) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి ఎల్బి నగర్ సిపి క్యాంపుకార్యాలయం (ఉమెన్ సేఫ్టీ ఆఫీసు)లో, కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గత ఆగస్టు16 నుండి 31 వరకు 228 ఫిర్యాదులు అందాయని తెలిపారు.ఫోన్ల ద్వారా వేధించినవి -39 , సోషల్ మీడియా అప్స్ ద్వారా వేధించినవి-86, నేరుగా వేధించినవి%-% 103. వాటిలో క్రిమినల్ కేసులు-5, పెట్టి కేసులు-98,113 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి. ఉషారాణి తెలిపారు. ముఖ్యమైన కేసులు కొన్ని...ప్రేమ పేరుతో సహోద్యోగిని వేధిస్తున్న వ్యక్తి అరెస్ట్ :షీ టీమ్ కి అందిన పిర్యాదు మేరకు, యువతి ఉద్యోగం చేస్తున్న సమయంలో, ఆమెతో పాటు పని చేసే వ్యక్తి ముందు ఫ్రెండ్లీగా మాట్లాడి ఆ తర్వాత లవ్ చేస్తున్నానని వెంటపడ్డాడు. ఆ తర్వాత అతని ప్రవర్తన నచ్చక యువతి అతనితో మాట్లాడడం మానేసిన, అతను వెంటపడుతూ ఆమెకు లెటర్లు పంపిస్తూ,ఆమె గురించి చుట్టుపక్కల వారికి చెడుగా ప్రచారం చేయడం మొదలుపెట్టాడు. దీంతో విసిగిపోయిన యువతి షి టీమ్ ని సంప్రదించగ నిందితున్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి, నిందితుణ్ణి అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగినది. **సోషల్ మీడియాలో వేదిస్తున్న వ్యక్తి అరెస్టు:** ఒక యువతి ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుంది. గత రెండు సంవత్సరాల నుండి నిందితుడు ప్రేమించమని, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ ల ద్వారా మెసేజెస్ పంపుతూ వేదిస్తున్నాడు. ప్రేమించకపోతే ఫోటోలను మార్ఫింగ్ చేసి ఆన్లైన్లో పెడతానని, అంతేకాకుండా కుటుంబ సభ్యులకు బంధువులకు పంపుతానని బెదిరించాడు.ఈ విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు.మహిళను వేదిస్తున్న వ్యక్తి అరెస్టు: అందిన పిర్యాదు మేరకు ఒక మహిళకు అదే ప్రాంతంలో నివసించే నిందితుడి తో పరిచయం ఏర్పడినది. తరచుగా ఆమెతో మాట్లాడుతుండేవాడు. తరువాత ఆమెకు ఫోన్లు చేస్తూ, ఇబ్బంది కరంగా మాట్లాడుతూ, ఆమెను అసభ్యంగా దూషిస్తూ, మానసికంగా వేధిస్తున్నాడు. దీంతో బాధితురాలు ఈ విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపారు. **బస్ స్టాండ్ లో న్యూసెన్స్ పోకిరీలు అరెస్టు:** తుక్కుగూడ బస్టాండ్ లో న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్ మహేశ్వరం అక్కడికి చేరుకొని న్యూసెన్స్ చేస్తున్నా యువకులను అదుపులోకి తీసుకొని వారి పై పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. అవగాహన కార్యక్రమాలు : సెప్టెంబర్ 16 నుండి 31 వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 86 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 17210 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు, నేరాలు జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది. మెట్రో-రైల్ డెకాయ్ఆపరేషన్స్: రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, మహిళా కంపార్ట్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (9 )మంది పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా ఫైన్ వేయించారు. మహిళలు వేధింపులకు గురి అయినప్పుడు వెంటనే షి టీం రాచకొండ వాట్సప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ఆ ప్రాంత షీ టీమ్ అధికారుల నంబర్లు భువనగిరి 8712662598,చౌటుప్పల్ - 8712662599, ఇబ్రాహీం పట్నం -8712662600, కుషాయిగూడ -871266 2601, ఎల్బీనగర్ - 8712662602, మహేశ్వరం -8712665299, మల్కాజ్ గిరి-8712662603,వనస్థలిపురం - 8712662604, యాదాద్రి -8712665300 లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి. ఉషా రాణి, ఏసిపి పల్లె వెంకటేశ్వర్లు ,ఇన్స్పెక్టర్లు ఎం.ముని, జి. అంజయ్య, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# విహెచ్‌పిఎస్, సిహెచ్‌పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం

**వికలాంగుల, వృద్ధుల, వితంతువుల పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్ల మంజూరుకై సెప్టెంబర్ 15న విహెచ్‌పిఎస్, సిహెచ్‌పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడిలను జయప్రదం చేయండి - ఎంఎస్‌పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్ర బాబు మాదిగ**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తక్షణమే నిలబెట్టుకోకపోతే రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అడ్రసును గల్లంతు చేస్తాం. డిసెంబర్ 9న సోనియా గాంధీ పుట్టినరోజు నాడే పెన్షన్ పెంచి కొత్త పెన్షన్స్ కూడా ఇస్తానని సోనియాను కూడా మోసం చేసిన రేవంత్ రెడ్డి.. పేదోళ్లకు న్యాయం చేసే విషయంలో చంద్రబాబును చూసి నేర్చుకోవాలని న్యాయం చేయకపోతే రానున్న అక్టోబర్ 11 వరకు రాష్ట్రాన్ని ఉద్యమాలతో అట్టుడికిస్తామని హెచ్చరించారు. విహెచ్‌పిఎస్, సిహెచ్‌పిఎస్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు జరుగనున్న ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడికి వేలాది మంది వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, బీడీ, గీత, నేత చేయూత పెన్షన్ దారులు తరలిరావాలని ఎంఎస్‌పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్ర బాబు మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎంఎస్‌పి దయామని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం సెప్టెంబర్ 15న తహసీల్దార్, కార్యాలయం విహెచ్‌పిఎస్, సిహెచ్‌పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మండల కార్యాలయం ముట్టడిస్తామని ఇకనైనా రేవంత్ రెడ్డి స్పందించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేనియెడల మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రభుత్వంపై యుద్ధమే చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌పిఎస్ బౌద్ధనగర్ అధ్యక్షురాలు నాగమణి, ఎంఎంఎస్ జాతీయ నాయకురాలు భూపతి సుజాత మాదిగ, సూరారం సుజాత మాదిగ, లింగం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు రఘుకు మాజీ జెడ్పిటిసి దంపతుల పరామర్శ



ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 12): ఇటీవల ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు రఘును కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు పరామర్శించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని ఆయన నివాసానికి వచ్చిన మాజీ జెడ్పిటిసి దంపతులు ప్రమాదానికి కారణమైన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రమాదాలు జరిగినపుడు మానసిక స్థైర్యం కోల్పోకూడదన్నారు. వృత్తి రీత్యా జర్నలిస్టులకు ఎన్నో ఒత్తిడిలు ఉన్నాగాని వాహనాలపై ప్రయాణం చేసే సమయంలో జాగ్రత్తగా మసులు కోవాలన్నారు. ఆ భగవంతుడి దయతో పెద్ద ప్రమాదం తప్పిందని జర్నలిస్టు రఘు త్వరగా కోలుకోవాని వారు ఆకాంక్షించారు.

## కడ్తాల్‌లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుచేయాలి

**పేదలకు ప్రభుత్వాసుపత్రి అందుబాటులో లేక ప్రైవేటును ఆశ్రయించి ఇబ్బందులు పడుతున్నారు : బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నింగ్యారి యాదగిరి**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12): కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి అందుబాటులో లేక పేద, మధ్యత రగతివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, మక్తమాధారం మాజీ వార్డుసభ్యులు నింగ్యారి యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. 24 గ్రామపంచాయతిలు కలిగిన కడ్తాల్ మండలంలో అత్యధికంగా పేద వర్గానికి చెందిన ప్రజలే ఉన్నారని, ఇటీవల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి విషజ్వరాల బారినపడ్డ పేదలు ప్రభుత్వాసుపత్రి అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటును ఆశ్రయించి వేల రూపాయలు ఖర్చుచేసుకున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు శుక్రవారం నింగ్యారి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కడ్తాల్ మండల పేదల ఆరోగ్య పరిరక్షణ, ఇబ్బందులను గుర్తించి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవచూపి కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలని నింగ్యారి యాదగిరి కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**- కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు12): ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో బి.ఎ.,బి.కాం., బిఎస్సి లైఫ్ సైన్స్, బిఎస్సి ఫిజికల్ సైన్స్ కోర్సులలో మిగిలిన సీట్ల కొరకు స్పాట్ అడ్మిషన్స్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేష్ తెలిపారు. శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ అడ్మిషన్స్ కోరే విద్యార్థులు ఈ నెల 15,16 తేదీలలో స్థానిక విద్యార్థులకు, 18,19 వ తేదీలలో స్థానిక, స్థానికేతర విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలోని రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని , ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు స్పాట్ అడ్మిషన్లలో స్కాలర్ షిప్ సౌకర్యం లేదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేష్ తెలియచేశారు. ★స్పాట్ అడ్మిషన్స్ కొరకు తీసుకురావలసినవి 1. దోస్త్ డిగ్రీ అడ్మిషన్స్ కోసం రూ.425 ఫీజు చెల్లించి క్రింద తెలియచేసిన సర్టిఫికెట్లతో (అన్ని ఒరిజినల్స్ - జిరాక్స్ సెట్)2. టి.సి3. ఇంటర్ మెమో 4. ఎస్ఎస్‌సి మెమో 5 బోనఫైడ్ సర్టిఫికెట్ 6 ఆదాయ సర్టిఫికెట్ 7. కుల సర్టిఫికెట్ 8.ఆధార్ కార్డు9 .పాసు ఫోటో సైజ్ కలరు ఫోటోలు (2) దోస్త్ డిగ్రీ అడ్మిషన్స్ కోసం 9440447737, 7702923044 నెంబర్లను సంప్రదించగలరు.

## సూర్ రెడ్డి శ్రీనివాసరెడ్డికి సతీ వియోగం

**నివాళ్ళు అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సతీమణి, సూర్ రెడ్డి రాధిక అనారోగ్య కారణాల వలన శుక్రవారం ఉదయం పరమపదించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి హుటాహుటిన జల్ పల్లి గ్రామానికి వెళ్లి సూర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను గుండెకు హత్తుకొని పరామర్శించి, ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పిల్లల చదువుల గురించి వాకబు చేసి వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు.